CHANGE OF NAME

I, MALINA SUGUNA MEHER w/o Malina Hari Mehar, D.no. 54-11-57/1, GF-2, Sri Dwarams Apts, GO's Colony, Maddilapalem, Visakhapatnam, A.P, do hereby solemnly and sincerely affirm and state as follows.
I Submit that my old name **MALINA SUGUNA,** is now changed and called as **MALINA SUGUNA MEHER** (New Name). Henceforth all my documents and correspondence wii be cotinued with my new name.

sd/ **MALINA SUGUNA MEHER**

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 2 విశాఖపట్నం, 30 సెప్టెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ప్యాసింజర్ కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు తప్పనిసరి



న్యూఢిల్లీ: కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇవాళ ఓ కీలక ట్వీట్ చేశారు. ప్యాసింజర్ కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు తప్పనిసరిగా ఉండాలన్న నియమాన్ని వచ్చే ఏడాది అక్టోబర్ ఒకటో తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎం-1 క్యాటగిరీలో కార్లలో ఇక నుంచి ఆరు ఎయిర్‌బ్యాగ్స్ ఉండాల్సిందే. ఎంత ఖరీదైన కార్లు అయినా లేక వేరియంట్లు అయినా.. ప్రయాణికుల భద్రతకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రస్తుతం ఆటోమొబైల్ పరిశ్రమలో ప్రపంచవ్యాప్తంగా అవరోధాలు ఉన్నాయని, వాటి ప్రభావం కూడా అధికంగా ఉందన్నారు. కార్లలో కనీసం ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ఉండాలని, ఆ నియమాన్ని వచ్చే ఏడాది అక్టోబర్ ఒకటో తేదీ నుంచి తప్పనిసరిగా అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా కలెక్టర్లతో సీఎం స్పందన

తాడేపల్లి: ఎస్‌డీజీ(స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు) సాధన ఆఫారంగా కలెక్టర్లకు మార్కులు ఉంటాయని, ఎస్‌డీజీ లక్ష్యాలే కలెక్టర్ల పనితీరుకు ప్రమాణమని ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం స్పందన వీడియో కాన్ఫరెన్స్ చేపట్టారు. ఈ సందర్భంగా.. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో కేటాయించిన నిధులపై సమీక్ష జరిపారు.

గ్రామ, వార్డు సచివాలయాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించిన తర్వాత నెల రోజుల్లో ప్రాధాన్యతా పనులు మొదలు కావాలని సీఎం జగన్ ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే.. అక్టోబరు 25న ఈ-క్రాపింగ్ జాబితాలు సచివాలయాల్లో ప్రదర్శించాలని, ఈ మేరకు షెడ్యూల్ వివరించారాయన.

అలాగే.. ఉపాధి హామీ పథకం కింద కనీసం వేతనం రూ.240 అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు సీఎం జగన్. డిసెంబర్ 21వ తేదీ నాటికి బదు లక్షల ఇళ్లు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో 3.5 లక్షలు, 1.5 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే.. కొత్తగా అర్హులైన లబ్ధిదారులకు ఫేజ్-3 కింద డిసెంబర్‌లో ఇళ్ల మంజూరు చేయాలన్నారు.

ఎస్‌డీజీ(స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు) సాధన ఆఫారంగా కలెక్టర్లకు మార్కులు ఉంటాయని, ఎస్‌డీజీ లక్ష్యాలే కలెక్టర్ల పనితీరుకు ప్రమాణమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. స్పందనలో వస్తున్న ఫిర్యాదులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించడంతో పాటు జాతీయ రహదారులకు కావాల్సిన భూసేకరణ, వైఎస్సార్ అర్బన్-విలేజ్ క్లినిక్స్ పై సీఎం జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

వివాహిత, అవివాహిత మహిళలందరికీ అబార్షన్ హక్కు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు గురువారం ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్ ఇచ్చింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) కేసులో తీర్పును వెలువరించే సమయంలో మహిళలందరికీ అబార్షన్‌ను ఎంచుకునే హక్కు ఉందని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది.

అబార్షను అనుమతించకపోవడం ఆ స్త్రీపై విహారమే "ఎంటీపీ చట్టం ప్రకారం అవివాహిత స్త్రీలకు అబార్షన్ చేసుకునే హక్కు ఉంది. భారతదేశంలో అబార్షన్ చట్టం ప్రకారం వివాహిత, అవివాహిత స్త్రీల మధ్య ఎటువంటి భేదం చూపబడదు' అని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. "అబార్షన్ కోసం, రేప్‌లో వైవాహిక అత్యాచారం కూడా ఉంటుంది" అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. '20-24 వారాల మధ్య గర్భంతో ఉన్న ఒంటరి లేదా అవివాహిత గర్భిణీ స్త్రీలను అబార్షన్‌కు అనుమతించకుండా నిషేధించడం, వివాహిత మహిళలను అనుమతించడం అనేది ఆర్టికల్ 14 మార్గనిర్దేశక స్ఫూర్తికి విహారం కలిగిస్తుంది' అని కోర్టు తన తీర్పులో పేర్కొంది.

చట్టాలు నేటి పరిస్థితులు గుర్తించాలన్న సుప్రీంకోర్టు న్యాయస్థానం తన తీర్పులో.. "ఆధునిక కాలంలో చట్టం అనేది వ్యక్తుల హక్కులకు వివాహం ఒక ముందస్తు షరతు అనే భావనను తొలగిస్తాంది. ఎంటీపీ చట్టం నేటి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. పాత నిబంధనలకు పరిమితం కాకూడదు. చట్టం అలాగే ఉండకూడదు. స్థిరంగా, మారుతున్న సామాజిక వాస్తవాలను గుర్తుంచుకోవాలి' అని పేర్కొంది.

వైవాహిక అత్యాచారం కూడా అబార్షన్ విషయంలో అత్యాచారమే కానీ, అసురక్షిత అబార్షన్‌లపై ఆందోళన వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం.. "ప్రసూతి మరణాలకు అసురక్షిత అబార్షన్‌లు మూడవ ప్రధాన కారణం. భారతదేశంలో జరిగే 60% అబార్షన్‌లు సురక్షితం కాదు. సురక్షితమైన అబార్షన్ సేవలకు ప్రాప్యతను నిరాకరించడం ద్వారా, నిర్బంధ గర్భస్రావ పద్ధతులు అసురక్షితానికి దారితీస్తాయి' అని వ్యాఖ్యానించింది. "లైంగిక వేధింపులు లేదా అత్యాచారం నుంచి బయటపడిన వారి తరగతిలో వివాహితులు కూడా భాగం కావచ్చు. ఒక స్త్రీ తన భర్తతో ఏకాభిప్రాయం లేని సెక్స్ ఫలితంగా గర్భవతి కావచ్చు' అని కోర్టు పేర్కొంది. వివాహిత భాగస్వామి ద్వారా కూడా ఒక మహిళ అత్యాచారానికి పాల్పడినట్లు క్లెయిమ్ చేస్తే అబార్షన్ కోసం అత్యాచారం అంటూఎఫ్ఐఆర్ నమోదు చేయవలసిన అవసరం లేదు' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ప్రాక్టీషనర్ గుర్తింపును వెల్లడించాల్సిన అవసరం లేదు పోస్కో చట్టం ప్రకారం అబార్షన్ చేయమని కోరితే రిజస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లు మైనర్

(మిగతా 2లో)

పండుగలకు ప్రత్యేక రైళ్లు నడపనున్న తూర్పుకోస్తా రైల్వే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాబోయే పండుగ సందర్భాలలో ప్రయాణికుల రద్దీని క్లియర్ చేయడానికి, ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ గమ్యస్థానాలకు ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది.

1. సికింద్రాబాద్-సంత్రగచ్చి-సికింద్రాబాద్ దసరా ప్రత్యేక రైలు (2 ట్రిప్పులు):

రైలు నెం. 07645 సికింద్రాబాద్ - సంత్రాగచ్చి దసరా ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుండి 30 సెప్టెంబర్-2022 (శుక్రవారం) ఉదయం 08:40 గంటలకు బయలుదేరి విశాఖపట్నం 20:30 గంటలకు చేరుకుని 20:50 గంటలకు బయలుదేరి శనివారం 20:50 గంటలకు సంత్రగచి చేరుకుంటుంది. 10:25 గం.

తిరుగు దిశలో రైలు నెం. 07646 సంత్రాగచ్చి-సికింద్రాబాద్ దసరా ప్రత్యేక రైలు సంత్రాగచ్చి నుండి 01 అక్టోబర్-2022 (శనివారం) 18:00 గంటలకు బయలుదేరి విశాఖపట్నం 07:00 గంటలకు చేరుకుంటుంది మరియు ఆదివారం ఉదయం 07:20 గంటలకు బయలు దేరుతుంది. అదే రోజు 21:00 గంటలకు.

స్టాప్‌లు: నల్గొండ, మిర్యాలగూడ, సదికుదే, గుంటూరు, విజయవాడ, తాడేపల్‌గూడెం, రాజమండ్రి, సామల్‌కోట్, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలాసోర్, ఖరగ్‌పూర్, సికందర్ మధ్య సికందరాబాద్

కూర్పు: 1వ ఏసీ కమ్ 2వ ఏసీ-1, 2వ ఏసీ-4, 3వ ఏసీ-10, స్లీపర్ క్లాస్-3, జనరల్ సెకండ్ క్లాస్-2, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/డిసేబుల్డ్ కోచ్‌లు-1, జనరేటర్ మోటార్-1.

2. సికింద్రాబాద్-షాలిమార్-సికింద్రాబాద్ దసరా ప్రత్యేక రైలు (2 ట్రిప్పులు):

రైలు నం. 07741 సికింద్రాబాద్ - షాలిమార్ దసరా ప్రత్యేక రైలు 02 అక్టోబర్-2022 (ఆదివారం) 04:30 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి 15:10 గంటలకు విశాఖపట్నం చేరుకుని

(మిగతా 2లో)

పండుగ కార్యక్రమంలో భాగంగా టిడ్కో గృహ ప్రవేశాలపై ముందస్తు పరిశీలన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి గుంటూరు జిల్లా పర్యటనలో భాగముగా ఈ రోజు ఏ.పి.టిడ్కో చైర్మెన్. జమ్మాన ప్రసన్న కుమార్ మంగళగిరిలో ఏ.పి.టిడ్కోద్వారా నిర్మిస్తున్నటు వంటి గృహసముదాయాలను టిడ్కో ఇంజనీర్లతో కలిసి పురోగతిని పరిశీలించడం జరిగింది. నిర్మాణము లో ఉన్నటువంటి టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ యొక్క సత్వర పూర్తిపై సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితోనూ మరియు ఇంజనీరింగ్ సిబ్బందితోను విపులముగా చర్చించడం జరిగింది. మంగళగిరిలో 1728 వై.యెస్.ఆర్ జగన్నన్న నగర్ జంత్రీ గృహసముదాయాలను టిడ్కో ఇంజనీర్లు మరియు మునిసిపల్ అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది, మొత్తం గృహాలను అక్టోబర్ -2022 నాటికి పూర్తి స్థాయి సదుపాయాలతో లబ్ధిదారులకు అందించేవిధముగా ప్రజాళిక సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగింది. విధముగా రాష్ట్రములో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మాణం చేపట్టినటు వంటి అన్ని పురపాలక సంఘాలలో పర్యావరణం పరిరక్షించే విధముగా అవలంభించే విధముగా బయో ఫెన్సింగ్ ను ఏర్పాటు చేస్తూ వన్ మిలియన్ మొక్కలు నాటి లబ్ధిదారులకు అందించే విధముగా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ వారు, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ టిడ్కో సి.ఎల్.టి.సి అందరూ సమనన్వయము చేసుకొంటూ లబ్ధిదారులకు ఋణ మంజూరులో తమ పంతు కృషి చేయాలని కోరడమైనది.తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్ లు రాఘవ రావు

(మిగతా 2లో)

పెదబరడలో కాత్తపల్లి గీత సమక్షంలో బిజెపిలో చేరిన 100 మంది వైసిపి, టీడీపి కార్యకర్తలు

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): పాడేరు అసెంబ్లీ చింతపల్లి మండలంలోని పెదబరడ లో గురువారం బీజేపీ ప్రజా పోరు యాత్ర అసెంబ్లీ ఇంచార్జి కుడా కృష్ణారావు మండల అధ్యక్షుడు కాఫీ బోర్డు సభ్యుడు జైతే ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పి సమావేశంలో లో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మాజి అరకు ఎంపీ కొత్తపల్లి గీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో దేశంలో అభివృద్ధి జరుగుతుంది అని ఆమె అన్నారు జాతీయ బీజేపీ పార్టీ అన్ని రాష్ట్రాల్లో కూడా బిజెపి బలోపేతం చేయడానికి తాను కృషి చేస్తానని ప్రజల సమస్యలను తెలుసుకోవడం కోసమే ప్రజా పోరు యాత్ర కొనసాగుతున్నదని వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరాస్తూ సెప్టెంబర్17 నుండి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు రాష్ట్రంలో ప్రజాపోరు ,సేవా కార్యక్రమాల్లో కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు రక్తదానం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని పెదబరద గ్రామంలో ఈ రోజూ బీజేపీ జెండా ఆవిష్కరించడం తన అదృష్టమని అన్నారు ,బీజేపీలో ప్రతి ఒక్కరు చరాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా భారీ సంఖ్యలో టీడీపీ వైసిపి నుండి 100 కార్యకర్తలు బీజేపీలోకి చేరారు

బిజేపీ గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జి కురుసా రాజారావు , బీజేపీ ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్య పడాల్ ,కదుళ్ల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ , పెనుమాక , మరో కాఫీ బోర్డు సభ్యులు జైతే ప్రభాకర్,

(మిగతా 2లో)

ఆత్మీయుల అనుభూతుల మధ్య విశాఖ సమాచారమ్ 32వ వార్షికోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక 32వ వార్షికోత్సవం ఆ పత్రిక ఆత్మీయ అభిమానుల నడుమ ఆనందోత్సాహాలతో జరిగింది. సీనియర్ బీజేపీ నాయకుడు చెరువు రామకోటయ్య అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో అభిమానులందరూ విశాఖ సమాచారమ్ దినపత్రికతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలుత విశాఖ సమాచారమ్ సంపాదకులు వీరభద్రరావు అతిథులకు స్వాగతం పలికారు. 32 ఏళ్లలో విశాఖ సమాచారమ్ సాధించిన ప్రగతిని ఆయన వివరిస్తూ కేవలం అభిమానులు, స్నేహితుల ప్రోత్సాహంతోనూ పాఠకుల ఆదరాభిమానాలతో నూ ఈ విజయం సాధ్యమైందని అన్నారు. చెరువు రామకోటయ్య తన అధ్యక్షోపన్యాసంలో విశాఖ సమాచారమ్ నిబద్ధతను విలువలతో కూడిన నిర్వహణా విధానాన్ని ప్రశంసించారు. స్థానికంగా 32 ఏళ్ల క్రితం ప్రారంభమైన విశాఖ సమాచారమ్ దినపత్రికను నగర ప్రజలంతా సొంత పత్రికగా భావించి కొనుగోలు చేయాలని, వ్యాపారవేత్తలు తమ వాణిజ్య అవసరాల కోసం ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. అఖిలభారత ఇన్స్యూరెన్స్ అధికారుల సంఘం అధ్యక్షులు రామసుధాకర్ మాట్లాడుతూ విలువలతో కూడా పత్రికలను నడపచ్చని విశాఖ సమాచారాన్ని చూసి ప్రతీఒక్కరూ అర్థం చేసుకోవాలని, పాత్రికేయత ప్రాధాన్యత విలువలపై మాత్రమే ఆధారపడి ఉంటుందని అన్నారు. రాణిమెమోరియల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రంగారావు చెరదు మాట్లాడుతూ 16 ఏళ్లుగా తమ కళ్ల ముందు విశాఖ సమాచారమ్ సొంత భవనంలో ముద్రితమవుతోందని, ఈ పత్రిక కారణంగా ఈ కాలనీకి ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం వంటి ఎందరో ప్రముఖులు విచ్చేశారని, అర్థవంతమైన వార్తలతో విశాఖ సమాచారమ్ సాధారణ ప్రజలకు కూడా ప్రీతిపాత్రమైందని అన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా గౌరవప్రదంగా పిఠాపురం కాలనీలో విశాఖ సమాచారమ్ నిర్వహించడం అందరికీ గర్వకారణంగా ఉందని అన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్‌టి గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి వై.వి.జయకుమార్ మాట్లాడుతూ బీదవారు గాని, లంచాలు ఇచ్చుకోలేనివారు గాని తమ సొంత పత్రికగా విశాఖ సమాచారాన్ని గురించి చెప్పుకుంటారని ఇందులో వార్తలు రావాలంటే డబ్బులు ఖర్చు చేయవలసిన అవసరం లేదని, ప్రజల కోసం వెలువడే ఏకైక పత్రికగా తమ అధికారులంతా విశాఖ సమాచారాన్ని గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత టెలిఫిలిమ్ నటులు బి.వి.ఆర్. మూర్తి, కల్చరల్ ఆర్టిస్ట్ సుజాత మూర్తి, విశాఖ సమాచారమ్ హిందీ పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ రాఘవేంద్ర మిశ్రా, సీనియర్ ఫిలిమ్ జర్నలిస్ట్ బాబూదేవ్, కాయర్‌బోర్డ్ మేనేజర్ వెంకటరామన్ తదితరులు విశాఖ సమాచారమ్ పత్రికతో తమ అనుబంధాన్ని వివరించారు.

విశాఖ సమాచారమ్ పత్రిక డీటీపీ సెక్షన్ ఇన్‌ఛార్జ్ రఘునాథ్ పండా జన్మదినం కూడా సెప్టెంబరు 29న అయినందుకు అతిథులంతా ఆయనను అభినందించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. రఘునాథ్ పండా కేకు కోసి అందరికీ అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

పండుగలకు ప్రత్యేక రైళ్లు నడపనున్న తొమ్మిదోస్తు రైల్వే

15:30 గంటలకు బయలుదేరి సోమవారం సాయంత్రం 06:05 గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. .

తిరుగు దిశలో రైలు నెం. 07742 షాలిమార్ - సికింద్రాబాద్ దసరా ప్రత్యేక రైలు 03 అక్టోబర్-2022 (సోమవారం) 14:55 గంటలకు సంత్రాగచ్చి నుండి బయలుదేరి 03:55 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది మరియు మంగళవారం 04:15 గంటలకు బయలుదేరి అదే సెకందరాబాద్ చేరుకుంటుంది. రోజు 16:00గం.

స్టాప్‌లు: కాజీపేట, వరంగల్, రాయనపాడు, ఏలూరు, రాజమండ్రి, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, పలాస, సోంపేట, బెర్హంపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలాసోర్, ఖరగ్‌పూర్, సంత్రగచ్చి మరియు షాలి సికింద్రాబాద్ మధ్య.

కూర్పు: 1వ ఏసీ కమ్ 2వ ఏసీ-1,2వ ఏసీ-4, 3వ ఏసీ-10, స్లీపర్ క్లాస్-3, జనరల్ సెకండ్ క్లాస్-2, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/డిసేబుల్డ్ కోచ్‌లు-1, జనరేటర్మోటార్-1.లిత్. నాందేడ్ - బెర్హంపూర్- నాందేడ్ దసరా ప్రత్యేక రైలులి

రైలు నెం. 07431 నాందేడ్-బెర్హంపూర్ దసరా ప్రత్యేక రైలు 1వ %ఉ% 8 అక్టోబర్-2022 తేదీలలో శనివారాలలో 15:25 గంటలకు నాందేడ్ నుండి బయలుదేరి, దువ్వాడకు 09.25 గంటలకు చేరుకుంటుంది మరియు ఆదివారం 09:27 గంటలకు బయలుదేరి 14.30 గంటలకు బెర్హంపూర్ చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నం.07432 బెర్హంపూర్-నాందేడ్ దసరా స్పెషల్ రైలు 2వ & 9 అక్టోబర్-2022 తేదీలలో ఆదివారాల్లో 16.30 గంటలకు బెర్హంపూర్ నుండి బయలుదేరుతుంది, ఇది దువ్వాడకు 21.35 గంటలకు చేరుకుంటుంది మరియు 21.37 గంటలకు బయలుదేరి సోమవారం 15.45 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది.

స్టాప్‌లు: ముడ్‌ఖేడ్, ధర్మాబాద్, బాసర్, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్, సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం-నాన్‌పూర్, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం మధ్య రోడ్డు మార్గం. .

కూర్పు: 1వ AC -1,2వ AC-1, 3వ AC-6, స్లీపర్ క్లాస్-3, జనరల్ సెకండ్ క్లాస్-2, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/డిసేబుల్డ్ కోచ్‌లు-1, జనరేటర్మోటార్-1తో కూడిన LHB రేక్.

4. త్రివేంద్రం-టాటా నగర్-త్రివేంద్రం ప్రత్యేక రైలులి

రైలు నెం. 06192 తిరువనంతపురం-టాటానగర్ స్పెషల్ 1వ %ఉ% 8 అక్టోబర్-2022 తేదీలలో తిరువనంతపురం నుండి మధ్యాహ్నం 02.30 గంటలకు బయలుదేరుతుంది, ఇది దువ్వాడ 12.08 గంటలకు (మధ్యాహ్నం) చేరుకుంటుంది మరియు ఆదివారం 12.10 గంటలకు బయలుదేరి 04.20 గంటలకు టాటానగర్ చేరుకుంటుంది.

తిరుగు దిశలో, 06191 టాటానగర్-తిరువనంతపురం స్పెషల్ టాటానగర్ నుండి 4 & 11 అక్టోబర్-2022 తేదీలలో 05.15 గంటలకు బయలుదేరుతుంది, ఇది దువ్వాడకు 20.43 గంటలకు చేరుకుంటుంది మరియు 20.45 గంటలకు బయలుదేరి 05.50 గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది, మూడవ రోజు.

స్టాప్‌లు: ఈ జంట రైళ్లు దువ్వాడ, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, వాల్తేర్ డివిజన్ మీదుగా మునిగూడలో ఆగుతాయి.కూర్పు: LHB రేక్ 2వ AC-2, 3వ AC-4, స్లీపర్ క్లాస్-12, జనరల్ సెకండ్ క్లాస్-1, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/డిసేబుల్డ్ కోచ్‌లు-1, జనరేటర్మోటార్-1.

వివాహిత, అవివాహిత మహిళలందరికీ అబార్షన్ హక్కు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

గుర్తింపును వెల్లడించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎంటీపీని మైనర్‌లకు దూరం చేయడం శాసనసభ ఉద్దేశం కాదు. మహిళ సామాజిక పరిస్థితులు అమె రద్దు నిర్ణయంపై ప్రభావం చూపవచ్చు' అని సుప్రీంకోర్టు పేర్కొంది.

పీఎంజీ కార్యక్రమంలో భాగంగా దీక్షాగ్రామ ప్రేమ్‌కాలపై మొదటిస్థ పిలిశీలన

నాగేశ్వరమ్మ సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన కోటేశ్వర రావు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాదరావు డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్వెంకటాద్రిగ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

పెడబరడేలో కాత్తిపల్లి గీత సమక్షంలో జిలోపీలో చేరిన 100 మంది వైసీపీ, టీడీపి కార్యకర్తలు

జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకర్ , ఓబిసి జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం యువమోర్చా మండల అధ్యక్షుడు సతీష్ , తదితరులు పాల్గొన్నారు అధిక సంఖ్యలో గ్రామల్లో పెద్దలు , యువత , మహిళలు హాజరయ్యారు.

గజల్ శ్రీనివాస్ కు లతా మంగేష్కర్ స్మృతి పురస్కార్

పూణే: "భారత రత్న" లతా మంగేష్కర్ జన్మ దినోత్సవ సందర్భంగా మై హోమ్ ఇండియా మహారాష్ట్ర, ముమ్మూరు గిస్సిస్ ప్రసంచ రికార్డుల గజల్ గాయకుడు డా.గజల్ శ్రీనివాస్ ను " సంగీత సామ్రాజ్ఞి లతా మంగేష్కర్ స్మృతి పురస్కారం" జ్ఞాపిక , 21,000 వేల పురస్కార పాతితోషకం తో పూణే నగరంలో శ్రీ యశ్వంత్ రావు చవాన్ ఆడిటోరియం లో వేలాది మంది సమక్షంలో విశ్వ విఖ్యాత మరాఠీ కళాకారుడు శ్రీ ప్రశాంత్ దామ్లే , చేతుల మీదుగా సత్కరించి అవార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ సువీల్ దేవధర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రంలో డా.గజల్ శ్రీనివాస్ శ్రీ లతా మంగేష్కర్ పై శ్రీ రాజేంద్ర నాథ్ రెహబర్, కల్పల్ తిలక్ రాజ్, శ్రీ రవికాంత్ అన్మోల్ రచించిన హిందీ, ఉర్దూ గజళ్ళు గానం చేసి లతాజ కి గాన నీరాజనం అందజేశారు.

మంత్రి అమర్‌నాథ్‌చే కంటి వైద్య శిబిరం ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద కసింకోట పంచాయితీ కార్యాలయం ఆవరణలో శంకర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు లోపంతో ఇబ్బంది పడుతున్న అవ్వాతాతలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఆపరేషన్ కూడా చేసేందుకు శంకర్ ఫౌండేషన్ యాజమాన్యం ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు..వైయస్ రాజశేఖరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలాన్ని కూడా కేటాయించారని మంత్రి అమర్నాథ్ గుర్తుచేశారు గురువారం ఏర్పాటు చేసిన శిబిరానికి 178 మంది వచ్చారని వీరిలో 30 మందికి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు నిర్ణయించినట్లు అమర్నాథ్ తెలియజేశారు..కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు,కసింకోట సర్పంచ్ మంత్రి జయ రజిని, కలగా గున్నయ్య నాయుడు, అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, వైస్ ఎంపీపీ సెంటాకోట జ్యోతి శ్రీను, మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):కనకదుర్గ అమ్మ వారి కరుణాకటాక్షం నగర ప్రజల పై ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. గురువారం మేయర్ దంపతులు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అమ్మవారి కరుణాకటాక్షాలు నగర ప్రజలపైన, జివిఎంసి ఉద్యోగులపైన ఉండాలని లోకమాతను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నేడు అన్నపూర్ణా దేవిగా అమ్మవారి దర్శనంతో పాటు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేయడం నా పూర్వ జన్మ సుకృత్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంత ఘనంగా నిర్వహించిన ఆలయ ధర్మకర్త ఓమ్మి సురేష్, సభ్యులు జగన్, ఎం పోలారావు, భాస్కర్, శ్రీనుబాబు జివిఎంసి ఉద్యోగులను మేయర్ అభినందించారు.

ఏస్, ట్రాక్టర్ షైన్ శ్రేణి కోసం నూతన ప్రచారం ప్రారంభించిన ఏషియన్ పెయింట్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి ఇంట యజమాని కూడా తన వ్యక్తిత్వాన్ని, తన ప్రాధాన్యాలను చాటిచెప్పేలా తన ఇంటిని అలంకరించుకోవాలని భావిస్తుంటారు. కొనుగోలుదారులు చాలా మంది షైనీ ఫినిష్ కావాలని కోరుకుంటూ ఉంటారు, కాకపోతే అదెంతో ఖరీదైనదని, ప్రీమియం ఉత్పాదన అని అపోహపడుతుంటారు. అందుబాటు ధరలకే మంచి పైనింగ్ ను అందించేలా తమ చుట్టూరా ఉన్న ఉత్పాదనలపై వారికి అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం.

ఈ ఆలోచనతోనే ఇప్పుడు ఏషియన్ పెయింట్స్, అందుబాటు ధరల్లోనే

లభ్యమయ్యే తన ట్రాక్టర్ షైన్ (లోపలి గోడల కోసం), ఏస్ షైన్ (బయటి గోడల కోసం)లకు సంబంధించి తన నూతన ప్రచార కార్యక్రమంపైనెలుగులు ప్రసరిస్తోంది. ఈ పెయింట్లు వినియోగదారులకు దీర్ఘకాలం పాటు మెరుపును సహేతుక ధరకే అందిస్తాయి. ఇళ్లు కనిపించే తీరును మార్చివేసే ఈ పెయింట్లు మూడేళ్ల పనితీరు వారంటీతో లభ్యమవుతాయి, అంతే కాదు, ఇంటికి విలాసవంతమైన లుక్‌ను కూడా అందిస్తాయి.

ఒగ్గిపి ఇండియాచే రూపకల్పన చేయబడిన ఈ టీవీసీ ప్రత్యేకించి దక్షిణ భారతదేశ మార్కెట్ కోసం రూపొందించబడింది. ఇందులో మనం మిస్టర్ బాలా స్టోరిని చూడవచ్చు. ప్రముఖ నటుడు, కమెడియన్ బడవ గోపి ఈ పాత్రను పోషించారు. ఆయన ఇల్లు ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్ షైన్, ఏస్ షైన్ ఎమల్షియన్స్‌హోతో పెయింట్ చేయబడిన నేపథ్యంలో ఇది కొనసాగుతుంది. ఆ గోడల మెరుపు ఆయన ముఖంపై గర్వంగా ప్రతిఫలిస్తుంది.

జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం లో ఇచ్చిన పనుల మంజూరు ఉత్తర్వులు, ఈ-క్రాప్ నమోదు, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్, మిల్క్ యూనిట్స్ , డిజిటల్ లైబ్రరీ భవనాల నిర్మాణం, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, జగనన్న ఇండ్లు, టిడ్కో గృహాలు, జగనన్న భూ హక్కు - భూ రక్షా సర్వే, స్పందన, జాతీయ రహదారుల భూసేకరణ అంశాలపై సిఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామ వార్డు సచివాలయాల పరిధి లో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇంటింటి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడం తో పాటు ఆయా గ్రామాలకు సంబంధించిన అవసరమయిన పనులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, ఈ-క్రాఫ్ వంటి విషయాలలో కలెక్టర్లు, జిల్లా మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అనకాపల్లి నుండి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా ఎస్పి గౌతమి శాలి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పాల్గొన్నారు.

పట్టభద్ర ఓటర్ నమోదుపై ఉన్నతస్థాయి సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలో బాగంగా వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ ఉన్నవాటిని సత్వరమే పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఓటరు నమోదు ప్రక్రియ పై వీడియో కాన్ఫెరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ఓటర్లందరూ నవంబర్ 7వ తేదీ లోగా ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రీరివిజన్ రేవనలైజేషన్ ప్రతిపాదనలను అక్టోబర్ 5లోగా సమర్పించవలసి ఉన్నందున, ఈలోగా వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటుచేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్లను కోరారు. శాసనసభ నియోజక వర్గాల పరిధిలో ఉండవలసిన ఓటర్ల శాతం 75 కంటే

అధికంగా ఉంటే ఓటర్ల వివరాలను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులను సరిచేయాలని, అలాగే తక్కువ ఓటర్లు నమోదైన చోట మరోసారి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. జిల్లాల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం అక్టోబర్ 1వ తేదీ నుండి జరగాల్సి ఉందన్నారు. ఇప్పటికే పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఓటర్ల మార్పు చేర్పులు చేసుకోవడానికి గరుడ్ యాప్ ను ఇవ్వడం జరిగిందని, ఈ యాప్ వినియోగంపై బూతు లెవెల్ అధికారులకు (బి.యల్.ఓ) పూర్తి అవగాహన ఉండాలన్నారు. కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు బి.యల్.ఓ ల ద్వారా పరిశీలించి, అన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. వాలంటీర్లు ఓటర్ల నమోదు ప్రక్రియలో పాల్గొనరాదని, వారు పాల్గొన్నట్లు ఫిర్యాదులు అందితే విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ద్వారా ఇచ్చిన సలహాలు సూచనలు పాటిస్తామని, జిల్లాలో ఓటరు నమోదుకు, పేర్లు మార్పుకు వచ్చిన దరఖాస్తులు అన్ని పరిష్కరించి ఓటరు జాబితా ప్రచురించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాధన్, డిఆర్వో శ్రీనివాసమూర్తి, భీమిలి ఆర్డీఓ బాస్కర్ రెడ్డి, ఎన్నికల డిప్యూటి తహసీల్దారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం 30-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : పంచమి రా. 10.33
నక్షత్రం : అనూరాధ తె. 04.18
వర్జ్యం : ఉ. 09.03 ల 10.35 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

అతి త్వరలోనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభమౌతుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయస్థాయిలో అందించే ఫ్రైడ్ ఆఫ్ ఇండియా పురస్కారం న్యూ ఢిల్లీలో ఈ నెల 23వ తేదీన విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఈశ్వరి ప్రభాకర్, సిక్కిం మాజీ గవర్నర్ వాల్మీకి ప్రసాద్ సింగ్ చేతుల మీదుగా 23వ నేషనల్ లీడర్షిప్ సమ్మిట్ 2022 కార్యక్రమంలో సర్టిఫికెట్ అందుకున్నారు.

ఈ సందర్భంగా విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి ఈశ్వరి ప్రభాకర్ గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున ను గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆమెను అభినందించారు.

'జీ తెలుగు' 'పడమటి సంధ్యారాగం' సీరియల్ కి అశేష స్పందన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గతకొంతకాలంగా ' జీ తెలుగు ' సరికొత్త షోస్ మరియు సీరియల్స్ తో సందడి చేస్తున్న విషయం తెలిసిందే . ఇందులోభాగంగా , సెప్టెంబర్ 19 న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన ' పడమటి సంధ్యారాగం ' సీరియల్ , కేవలం వారంరోజుల్లోనే అశేష ప్రేక్షకాభిమానాన్ని చూరగొంది . సూపర్బార్ మహేష్ బాబు తన కూతురు సితారతో కలిసి ప్రొమోలో కనిపించడంతో సీరియల్ పై అంచనాలు అమాంతం పెరగగా , చక్కని కుటుంబ కథాంశంతో మరియు కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సీరియల్ దూసుకెళుంది . జయశ్రీ , ప్రీతి శ్రీనివాస్ , సాయి కిరణ్ , సొందర్య రెడ్డి మరియు అనిల్ అల్లం ప్రముఖ పాత్రలలో నటిస్తున్న ఈ సీరియల్ సోషల్ మీడియా మరియు ఇతర మాధ్యమాలలో మంచి రివ్యూస్ ని సంపాదించింది . ఈ సీరియల్ లోని కొన్ని సన్నివేశాలు విదేశాలలో చిత్రీకరింపబడడంతో , టీవీ అభిమానులు సీరియల్ యొక్క నిర్మాణ విలువలు సినిమాకి ఏ మాత్రం తీసిపోనట్టుగా ఉన్నాయని కితాబులిస్తుడడం విశేషం . అంతేకాకుండా , జానకి - సంధ్య అక్కాచెల్లెళ్ల అనుబంధం ఆధారంగా తీసిన సన్నివేశాలు ప్రేక్షకులను టీవీలకు కట్టిపడేస్తున్నాయి . ఈ సందర్భంగా నటుడు సాయి కిరణ్ మాట్లాడుతూ " పడమటి సంధ్యారాగం ' ప్రేక్షకులను తప్పకుండా మెప్పిస్తుందని ముందే ఊహించాము . కానీ , ఇప్పుడు అంతకుమించి వస్తున్న ఆదరణ చూసి చాలా ఆనందంగా ఉంది . ప్రేక్షకులు ఈ సీరియల్ లో నా పాత్ర (రఘురాం) వైవిధ్యభరితంగా ఉందని , నేను ఇంతకముందు పోషించిన పాత్రలకన్నా కాస్త భిన్నంగా ఉందని అభిప్రాయపడడం గర్వంగా ఉంది.

విశాఖ శారదాపీఠంలో నవావరణార్చన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదా పీఠంలో రాజశ్యామల శరన్నవరాత్రి మహోత్సవములు కొనసాగుతున్నాయి. గురువారం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు అన్నపూర్ణా దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి అవతారానికి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు హారతులిచ్చారు. అనంతరం రాజశ్యామల అమ్మవారి మూల విరాట్టుకు విశేష అభిషేకం నిర్వహించారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రాజశ్యామల పాదాల చెంత నిత్యం పూజలందుకునే శ్రీ చక్రానికి నవావరణార్చన నిర్వహించారు. విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామలా అమ్మవారు విగ్రహ రూపకంగా, యంత్ర రూపకంగా పూజలందుకుంటోంది. యంత్ర రూపకంగా పూజలందుకునే శ్రీ చక్రానికే ఈ ఉత్సవాలలో నవావరణార్చన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం విశిష్టంగా నిర్విరామంగా ఏడు గంటలపాటు జరుగుతుంది. రాజశ్యామలా అమ్మవారికి 64 రకాల శక్తులుంటాయని పురాణాలు చెబుతున్నాయి. ఆయా శక్తులన్నింటికీ నవావరణార్చన సమయంలో పూజలు చేస్తారు. ఈ అర్చనలో పంచామృతాలను వినియోగిస్తారు. శ్రీ చక్ర ఉపాసకుల చేతులమీదుగా నవావరణార్చన జరుగుతుంది. అర్చన ప్రీతగా పేరున్న రాజశ్యామలా అమ్మవారి ఆరాధనలో అత్యంత ముఖ్యమైనది నవావరణార్చన అని పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి తెలిపారు. ఏటా శరన్నవరాత్రి మహోత్సవాలలో ఈ విశిష్ట అర్చనా విధులను విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహిస్తుందని వివరించారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 30-9-2022

మాంసం తినే పాశ్చాత్య ఆవులు

అమెరికాలో ఎక్కడ చూసినా కనిపిస్తున్న ఆటిజం (పిల్లలలో బుద్ధిమాంద్యం), జైగాంటిజం (దన్నపిల్లలు కూడా రాక్షసులలా పెరిగిపోవడం), ఒబెసిటీ (ఊబకాయం), ప్రోకోసియస్ ప్యూబర్టీ (తొమ్మిదేళ్లకే ఆడపిల్లలు రజస్వలలు కావడం, ఎనిమిదేళ్లకే అబ్బాయిలకు గడ్డాలు మీసాలు రావడం), 25 ఏళ్లకే వస్తున్న రకరకాల కేన్సర్లు, ఆటో ఇమ్యూన్ డిసీజెస్ ఇవన్నీ ఎందుకొస్తున్నాయా అని తెగ పరిశీలించా చాలాసార్లు. వీటన్నిటికీ కొన్ని కారణాలు కనిపించాయి. అవి,

1. జీవనవిధానాలు లేదా లైఫ్ స్టైల్స్. అంటే, ఒక వేళకు నిద్ర లేవడం, నిద్రపోవడం లాంటి ఒక నియమిత జీవనవిధానం లేకపోవడం.

2. ఆహారదోషాలు. అంటే, ప్రాసెస్ చేసినవి, ప్రొజెస్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, రెడ్ మీట్ లాంటివి తెగ తినడం.

3. సిగరెట్లు, డ్రాగుడు, పీడ్ మొదలైనవి వివరీతంగా తీసుకోవడం.

4. ఉద్యోగ టెన్షన్లు. వివరీతమైన పని ఒత్తిడితో, టెన్షన్ తో, బాగా చేయకపోతే ఉద్యోగం పోతుందేమో అన్న భయంతో ఏళ్లకేళ్లు పనిచేయడం.

5. మోడ్రన్ మెడిసిన్ లో వాడబడుతున్న సింథటిక్ డ్రగ్స్, ఇంకా స్టెరాయిడ్స్ మొదలైన వాటి వాడకం. ప్రతి చిన్నదానికీ భయపడి పై పవర్ మందులు వాడెయ్యడం.

6.. వందలాది టీకాలను పుట్టినప్పటినుండీ పిల్లలకు విచక్షణారహితంగా వేయించడం.

ఇలా చాలా కారణాలు నాకు కనిపించాయి. కానీ వీటిని చెప్పినా కూడా ఎవరూ నమ్మనంతగా జనం తయారయ్యారు. పైగా, 'ఇవి కారణాలు కాదులే' అని తేలికగా కొట్టిపారేస్తున్నారు. సరే ఎవరి ఖర్మకు ఎవరు బాధ్యులు? అని నేనూ వదిలేస్తూ ఉంటాను.

మూడేళ్ల క్రితం మావాడు నాతో ఫోన్లో మాట్లాడుతూ, 'నాన్నా నేను పాలు పెరుగు మానేశాను. వీగన్ నయ్యాను' అన్నాడు.

నేను పాకయ్యాను.

'అదేంటి నాన్నా? పాలూ పెరుగూ మానేస్తే ఎలా? మనం తినే ఆహారంలో కాస్త ప్రొటీన్ అదే కదా? పైగా పెరుగేమో ప్రోబయాటిక్. గట్ హెల్త్ కి అది చాలా అవసరం. అది మానేస్తే ఎలారా?' అని కొంచం గదిమినట్టే అన్నాను.

మావాడు తేలికగా, 'నువ్వు ఇక్కడికొచ్చినపుడు నీకర్థమౌతుందిలే నాన్నా' అన్నాడు.

'సరే. అక్కడి పరిస్థితులేంటో మనకు తెలీవు కదా. చెప్పినవుడు చూద్దాం' అనుకోని నేనూ ఊరుకున్నాను.

ఇక్కడికొచ్చి నలభై రోజులయ్యాయి. ఈ నలభై రోజులలో అరుగుదలలో చాలా తేడా వచ్చింది. ముందు నీళ్ల తేడా అనుకున్నాను. కానీ రోజురోజుకూ కొన్ని సమస్యలు ఎక్కువౌతున్నట్లు అనిపిస్తున్నది. మొదటిరోజునుంచీ ఇక్కడ పాలు, పెరుగుల మీద నాకేదో అనుమానంగానే ఉంది. అవి సహజంగా ఉన్నట్లు అనిపించవు. రుచి తేడాగానే ఉంటుంది, అదీగాక వాటిని తీసుకున్న తర్వాతే అరుగుదల సమస్యలు ఎక్కువౌతున్నట్లు అనిపించింది. అందుకని ఈ మధ్యనే అవి రెండూ మానేశాను. వెంటనే అప్పటిదాకా కనిపిస్తున్న డైజెషన్ సమస్యలన్నీ మంత్రం వేసినట్లుగా మాయమయ్యాయి. ఈ రెండే అసలైన దొంగలని అర్థమైంది. వీటిమీద ఇంకాస్త రీసెర్చి చేద్దామని నిర్ణయించుకున్నాను.

ఈ లోపల డెట్రాయిట్ రిట్రీట్ వచ్చింది. నాలుగైదు రాష్ట్రాల నుండి సభ్యులు వచ్చారు. ఒకరోజున మాటల మధ్యలో ఇదే టాపిక్ వచ్చింది.

'డైరీ ప్రొడక్ట్స్ ఇక్కడివాళ్లకు అసలైన చేటు చేస్తున్నాయని నా ఉద్దేశ్యం' అన్నాను.

సభ్యులలో ఒక డాక్టర్ ఉన్నారు. ఆమె గత ముప్పై ఏళ్ళనుంచీ ఇక్కడ డాక్టర్ గా ఉన్నారు. ఆమె నా మాటలలో ఏకీభవించడమే గాక, ఇలా అన్నారు.

'ఇక్కడ ఆవులకు మాంసం తినిపిస్తున్నారు. వాటి పాలను కల్చర్ చేసి, చాలా మార్చేసి మార్కెట్లో పెడుతున్నారు. వాటిని త్రాగిన పిల్లల్లో మీరు చెప్పిన రోగాలన్నీ వస్తున్నాయి. చిన్నచిన్న పిల్లల్లో కూడా కేన్సర్లు వస్తున్నాయి. ఇక్కడి తిండే ఇక్కడి రోగాలకు కారణం, పాలు బాగా త్రాగాలని ఇక్కడి పిల్లలకు మనవాళ్లు తెగ తాగిస్తారు. అవే వాళ్ళ కొంప ముంచుతాయి. కానీ ఆ విషయం అర్థమయ్యేసరికి చేయి దాటిపోతుంది.'

నేను నిర్ఘాంతపోయాను.

'ఆవులకు మాంసమా?' అన్నాను నోరెళ్ళబెట్టి. కానీ అమెరికాలో ఆమె చాలా సీనియర్ డాక్టర్ అవడం చేత ఆమె చెప్పినది నమ్మక తప్పలేదు.

తరువాత రీసెర్చి చేస్తే దిమ్మెరపోయే నిజాలు బయటపడ్డాయి.

ఇక్కడ స్టోర్స్ లో, 'గ్రాస్ ఫెడ్ కౌ మిల్క్' అని విడిగా పాలపేకెట్లు దొరుకుతాయి. అంటే, 'గడ్డి తినే ఆవుల పాలు' అన్నమాట. మొదటిసారి స్టోర్స్ లో ఈ పాల పాకెట్స్ చూసినపుడు నాకు మళ్ళీ మతిపోయింది.

'ఆవులు గడ్డి తినక ఇంకేం తింటాయి?' అనడిగాను.

'అలా కాదు, బలం కోసం, మరిన్ని పాలివ్వడం కోసం వాటికి బీఫ్స్ పెడతారు. అంతేగాక హార్మోన్ ఇంజక్షన్లు ఇస్తారు' అని నాకు చెప్పారు.

ఇప్పుడు, ఆ బీఫ్స్ తో బాటు, మాంసాన్ని బాగా ఎండబెట్టి, పొడిచేసి, అందులో కలిపి ఆవులకు తినిపిస్తున్నారన్న దిగ్భ్రాంతికరమైన వాస్తవం బయటపడింది. అందులో పందిమాంసం కూడా ఉంటుందట. అందుకే ఇక్కడి పాలు ఏదోగా ఉంటాయి. పెరుగేమో బంక బంకగా సాగుతూ ఉంటుంది. సహజమైన రుచి వాటిలో ఉండదు.

అంటే, అలాంటి మాంసం తిని, హార్మోన్ ఇంజక్షన్లు చేయించుకున్న ఆవుల పాలు, డబల్ పాశ్చరైజేషన్, కల్చర్ చెయ్యబడిన తర్వాత, మనం త్రాగుతున్నాం. అదే పెరుగును తింటున్నామన్న మాట !

అనకాపల్లి కళలకు పెట్టింది పేరు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి కళలకు పెట్టింది పేరని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి అన్నారు. స్థానిక గవరపాలెం కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని స్థానిక మల్ల జగన్నాథంకళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక ప్రదర్శనల కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రెండవ రోజు నాటికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ నాటకారంగానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రస్తుతం కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా పూర్తిగా తగ్గుముఖం పట్టిందని కరోనా వలన భయపడాల్సిన అవసరం లేదని ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ఆమె అన్నారు. కనకదుర్గమ్మ కరుణాకటాక్షాలతో ప్రజలు దైనందిన కార్యక్రమాలు యధావిధిగా ఆనందంగా జరుపు కోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా నాటకోత్సవంలో పాల్గొన్న కళాకారులకు ఆమె అభినందనలు తెలిపారు. డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ నాటక రంగానికి ప్రోత్సాహం తగ్గిందనేది నిజం కాదు ఈనాడు ఈ ప్రాంగణంలో ఉన్న ప్రేక్షకులు అందుకు నిదర్శనం అన్నారు. మంచి నాటకం ప్రదర్శన ఉంటే ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు అన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు రాసిన నాటకాలు ద్వారా అనకాపల్లి కి దేశంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చాయి అన్నారు. నాటకం ఎప్పుడు సజీవంగానే ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కనకదుర్గమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, కే యం నాయుడు పొలమరశెట్టి సన్యాసినాయుడు, విశ్రాంత అధ్యాపకుడు విల్లూరి రామనాయుడు గొరిపతి మాస్టారు, కొణతాల రమణ అప్పారావు,పోటీలు అర్బనైజర్ కె ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో నాటికలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక నల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక ప్రదర్శనలు లో భాగంగా పిఠాపురం కొండే వరం శ్రీ మణికంఠ ఆర్ట్స్ సమర్పించిన ఈతరం కొడుకులు నాటిక, అనంతరం ప్రదర్శించిన నెల్లూరు ప్రియదర్శిని కళాకారులు నటించిన రౌతు నాటిక ప్రేక్షకులను అలరించాయి. ఈతరం కొడుకులు నాటిక ఇతివృత్తం వృద్ధాప్యంలో తల్లిదండ్రులు పిల్లల దగ్గరే ఉండాలని, స్నేహాలు రక్తసంబంధాలు కుటుంబ వ్యవస్థ అనేవి పునాదులపై ఆధారపడి ఉంటాయని అందువలన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో పిల్లలవద్దే జీవితాన్ని కొనసాగించాలని రచయిత ప్రయత్నించారు. ఈ నాటికలో రామచంద్రయ్యగా రాయవరపు శాస్త్రి హనుమంతుగా నాగం భట్ల రఘు, కౌశిక్ గా చలికాని వెంకట్రావు, వైదేహి పాత్రలో పలు చలనచిత్రాలలో నటించిన సీనియర్ కళాకారిణి ఉమా నటించారు. నటీనట్లు పాత్రౌచితంగా నటించి పాత్రలకు తగ్గట్టుగా తమ అభినయాన్ని పండించారు.ఈనాటికకు మూల కథ రావు కృష్ణారావు నాటకీకరణ దర్శకత్వం చెలికాని వెంకట రావ్ నిర్వహించారు.

రెండవ నాటిక ప్రియదర్శిని నెల్లూరు వారి రౌతు నాటిక విషయానికి వస్తే మనసు కల్లు తాగిన కోతి లాంటిది. కళ్లెం లేని గుర్రం లాంటిది అంటారు. ప్రతి మనిషి కామ క్రోధాలకు నిగ్రహించాలంటే మనసు అనే కళ్లెం లేని గుర్రాన్ని నియంత్రించే రైతు కావాలి. వివేక భూమి అన్యోన్య దంపతులు చామంతి పనిమనిషి రూపంలో ఇంట్లో ప్రవేశం తో ఒక బలహీన క్షణాన చామంతివైపు ఆకర్షితుడు అవుతాడు వివేక మనసులోని ప్రేరణతో, చివరకు మనసునే కళ్లెం లేని గుర్రాన్ని నియంత్రించే రౌతు అవుతాడు వివేక్. రౌతు నాటిక లో పాత్రలు పాత్రధారులు వివేక్ పాత్రలో సుధాకర్, బుద్ధి పాత్రలో జబి కే మూర్తి, మనసు పాత్రలో ముని కుమార్, చిన్నయ్యగా వెంగయ్య భూమి గా అమృత వర్షిని, చామంతిగా జ్యోతిరాణి నటించారు. నటీనటులు పాత్రో చితంగా నటించి పాత్రలకు న్యాయం చేకూర్చారు. నాటిక పతాక సన్నివేశంలో భూమి పాత్రధారిని అమృత వర్షిని స్త్రీ ఔన్నత్యం గురించి, అమ్మ తనం గురించి చెప్పిన డైలాగులు ప్రేక్షకులు చేత చప్పట్లు కొట్టించాయి. జి బి కే మూర్తి రచించిన రౌతు నాటికకు నెల్లూరు సుధాకర్ దర్శకత్వం వహించారు.

నాడు నేడు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు నేడు పనులకు నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 90 లక్షల తొమ్మిది వేల రూపాయల వ్యయంతో చేపడుతున్న మరమ్మతు పనులకు నేడు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు ప్రారంభించారు. నాడు నేడు సమగ్ర శిక్ష ఏ ఈ గణేష్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రాబోయే కాలానికి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని ఉద్దేశంతో ఇలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది ఎంపీపీ రత్నం జెడ్పిటిసి సభ్యురాలు కానుబమ్మ, గ్రామ సర్పంచ్ పైరత్నకుమారి స్థానిక నాయకులు వైస్ ఎంపీపీ ఏపం నానాజీ, కొండబాబు శేషారత్నం రాజు నరసింహమూర్తి గొల్ల బాబురావు నాగేష్ చందర్రావు గోవిందు అల్లు రమణ తాతబాబు తదితర నాయకులు పెద్దలు ప్రిన్సిపల్ శైలజ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఎంఈఓ డివిడి ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అన్నపూర్ణా దేవిగా కనకదుర్గమ్మ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణములో గవరపాలెం శతకం పట్టు లో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గురువారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకారం చేశారు. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజలు. అభిషేకాలు నిర్వహించారు. భవానీ మాల కారణ భక్తులుకు మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ ఆర్థిక సాయంతోఅన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్రి సన్యాశినాయుడు (ఉత్సవకమిటీ ఛైర్మన్), పోలిమేర శ్రీను,పాలకవర్గ సభ్యులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలోసామూహిక కన్యకల పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ మందపంలో కన్యకల పూజలు సామూహికంగా నిర్వహించారు, శ్రీ కన్యకా పరమేశ్వరి హరిభజన మందలం సభ్యులచే కోలాట నృత్య ప్రదర్శన జరిగింది.ఈ కార్యక్రమంలో. ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్ , కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల్ శ్రీనివాసరావు. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విజయరామరాజుపేట శ్రీ విజయ దుర్గ నవరాత్రి మహోత్సవంలో భాగంగా గురువారం అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకాయశోద రవి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పట్టణ సీఐ దాడి మోహన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయరామరాజుపేట గ్రామ కమిటీ సభ్యులు అప్పికొండ వెంకటరావు, ఆడారి కుమారస్వామి, ఎల్లంకి సత్తిబాబు, బొబ్బిలి అప్పారావు, పూడి త్రినాథ్, పల్లా శ్రీనివాసరావు, అల్లు త్రినాథ్ పలకావర లక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుతో కామాక్షమ్మ బొమ్మ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నిదాన దొడ్డిలో వెలసిన శ్రీ కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు సందర్భంగా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో కామాక్షి దేవి రూపంలో వేసిన ముగ్గు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కామాక్షి అమ్మవారు శ్రీ ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ మందపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.,ఈ కార్యక్రమంలో, పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోసూరి మన్మథరావు. దోసూరు చంద్రశేఖర్. కోశాధికారి, కడియం రామకృష్ణ,పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయంలో ఘనంగా ఊంజల సేవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగాగురువారం, రేణిటి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ చక్ర మేరువు కు పంచామృత్ అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఊంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సేవలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సతీమణి పద్మావతి, దాడి జైవీర్, ప్రముఖ రచయిత దాడి సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జీపీఎంసీ. 80, 81 వార్డ్ ఇన్చార్జిలు, కొణతాల భాస్కరరావు, పీలా రాంబాబు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ లక్ష్మి నగేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజాపోరు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ప్రజా పోరు కార్యక్రమము తగరపువలస 1,2 వార్డ్ అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డు నందు జరిగింది .ఈ కార్య క్రమంలో విశాఖ పార్లమెంట్ జిల్లా ఉపాధ్య క్షులు తాతిపూడి ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. 1,2 వార్డుల అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక పాలన, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలన ,వైకాపా నాయకులు యొక్క దౌర్జన్యాలు కు వ్యతిరేకంగా ప్రజాపోరు కార్యక్రమం జరుగుతుందనీ అన్నారు. అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను తమవి గా చెప్పుకుంటూ వైకాపా ప్రభుత్వం డంకాలు పలుకుతుందనీ చెప్పారు. అసలు వైకాపా ప్రభుత్వం ఈ మూడున్నర ఏళ్ళలో ఏమి అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజలు శ్రేయస్సు కోసం కృషి చేస్తుందనీ తెలిపారు. ప్రజలకు ఎలాంటి సహాయం కోసమైనా అందుబాటులో ఉంటామనీ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ కురుమెళ్ళ కవిత,అప్పల రమణ ,చిన్నారావు,భాగ్య, తొనంగిరాము, పవన్, శేషు, భార్గవ్, నవీన్, ధరణి, ఈశ్వరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

వీటితో చేసిన బ్రేక్‌ఫాస్ట్ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!

కరోనా పుణ్యమా అంటూ.. చాలా మందికి ఆరోగ్యంపై శ్రద్ధపెరిగింది. వారి డైట్‌లో అన్‌హెల్తీ ఆహారాన్ని తీసేసి.. ఆరోగ్యకరమైన, పోషకవిలువలున్న ఆహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో చిరుధాన్యాలు తమ ఆహారంలో చేర్చుకోవడానికి ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమంటూ చిరుధాన్యాలను తమ ఆహార మెనూలో చేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు. అరికల పొంగలి, కొర్రల ఇడ్లీ, సజ్జల దోశలు, జొన్న రొట్టెలు.. ఇలా చిరుధాన్యాలతో ఎన్నో రకాల డిషెస్ చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది, ఎన్నో అనారోగ్యాలు దూరమవుతాయని చాలా మందికి తెలుసు. ఇవి మనం ఫిట్‌గా ఉండటానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీర బరువుని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు, మీ డైట్‌లో చిరుధాన్యాలు చేర్చుకుంటే మంచి రిజల్టు ఉంటాయని చెబుతున్నారు.

చిరుధాన్యాలలో మన శరీరానికి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్, ఫైబర్, సాల్ట్స్, మినరల్స్, విటమిన్ B12, B6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. . మాంసాహారంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. మహిళలు చిరుధాన్యాలను వారి డైట్‌లో చేర్చుకుంటే.. రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుంది. దీనిలో పుష్కలంగా ఉంటే ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుంది. బౌల్ మూవ్‌మెంట్ సాఫీగా ఉండేలా చూసుకుంటుంది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. చిరుధాన్యాలు బరువు తగ్గేందుకు సహాయపడతాయని ఇక్రిశాట్ వెల్లడించింది. . చిరుధాన్యాలను తరచూ తినడం వల్ల శరీరంలోని మొత్తం కొలెస్ట్రాల్‌తో పాటు, హానికారక ట్రైగ్లిజరైడ్స్ మోతాదునూ తగ్గిస్తాయని స్పష్టం చేసింది. వివిధ దేశాలకు చెందిన ఐదు సంస్థలు ఇక్రిశాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అధ్యయయనంలో ఇప్పటికే జరిగిన 19 పరిశోధనల ఫలితాలను విశ్లేషించారు. చిరుధాన్యాలను తరచూ తిన్నవారిలో మొత్తం కొలెస్ట్రాల్ మోతాదు 8% వరకు తగ్గిందని, అదే సమయంలో హానికారక లోడెన్సిటీ లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరాల్ కూడా 10% వరకు తగ్గినట్లు ఈ అధ్యయనం స్పష్టం చేసింది.

?క్యాలరీలు త్వరగా కరుగుతాయి.. చిరుధాన్యాలలో ఉండే ఫైబర్ ఆహారం ద్వారా శరీరం పొందిన అధిక క్యాలరీలను ఖర్చుయ్యేలా చేస్తుంది. దీనివల్ల అధిక బరువు సమస్య దరిచేరదు. చిరుధాన్యాలలో ఉండే.. విటమిన్ B కార్బొహైడ్రేట్లు, ప్యాట్స్‌ను విచ్ఛిన్నం చేసి.. రక్తంలోని హెమొగ్లోబిన్ స్థాయిల్ని అదుపులోకి తెస్తుంది. దీని కారణంగా రక్తనాళాల్లో ఎక్కువ కొవ్వులు చేరవు. చిరుధాన్యాలు రోజూ ఆహారంలో చేర్చుకుంటే గుండె సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు.. బరువు తగ్గాలనుకునే వారికి చిరుధాన్యాలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. పప్పు ధాన్యాలతో పోలిస్తే చిరుధాన్యాల్లో ఫైబర్, విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్, అమైనో యాసిడ్స్.. వంటివన్నీ అధికంగా లభిస్తాయి. దీనిలో మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, కాపర్.. వంటి శరీరానికి అవసరమైన మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలన్నీ లభించడం వల్ల ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. చిరుధాన్యాలు జీవక్రియల పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. దీంతో శరీరంలో పేరుకున్న కొవ్వు నిల్వలు సులభంగా కరిగిపోతాయి. దీనివల్ల, శరీర బరువు కంట్రోల్‌లోనికి వస్తుంది.

ఎముకలు స్ట్రాంగ్ అవుతాయ్.. ఈ రోజుల్లో చాలా మంది మహిళలు కాల్షియం లోపంతో బాధపడుతున్నారు. దీనికారణంగా ఎముకల సమస్యలు అధికమవుతున్నాయి. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే.. కాల్షియం లోపాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాగుల్లో లభించే క్యాల్షియం, విటమిన్ 'డి'.. ఎముకలు బలంగా తయారయ్యేందుకు దోహదపడతాయి. కాబట్టి రోజూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎముకలు దృఢంగా తయారవుతాయి.

కాళ్ల వాపు కిడ్నీ జబ్బుకు సంకేతమా? నిజమా ?

నడుము నొప్పి వస్తే చాలు కిడ్నీ జబ్బు ఉందని, కిడ్నీల్లో రాళ్లు ఉన్నాయని అందుకే నడుము నొప్పి వస్తుందని అంటారు. అలాగే మూత్రం రంగు మారితే, కాళ్ల వాపు వస్తే కిడ్నీలు పాడై పోయాయని భయపడతారు. అయితే ఇందులో కొంత నిజం ఉన్న మాట వాస్తవమే అయినా.. ప్రతి చిన్న విషయానికి మదన పడిపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు వైద్యులు. అలాగే శరీరంలో వచ్చే చిన్న చిన్న మార్పులను కూడా క్షుణ్ణంగా గమనించాలని సూచిస్తున్నారు.

దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అనేది గుర్తించబడని ప్రజారోగ్య సంక్షోభం. దీని వల్ల చనిపోతున్న వారి సంఖ్య.. రొమ్ము క్యాన్సర్ లేదా ప్రోస్టేట్ క్యాన్సర్ కంటే ఎక్కువగా ఉంది. కిడ్నీ జబ్బు, మధుమేహం, అధిక రక్తపోటు ఈ మూడూ ఉన్న వారి కాళ్లలో ఎడెమా(వాపు) రావొచ్చు.

కాళ్ళ వాపుకు కారణాలేంటి? కాళ్లలో వాపు అనేక కారణాల వస్తుంది. ఈ కారణాలు సాధారణం నుండి తీవ్రమైనవి వరకు ఉంటాయి. ఎక్కువ సేపు కూర్చున్నా లేదా నిలబడినా - లేదా మీరు చాలా బిగుతుగా ఉండే ప్యాంటు ధరించినా.. మీ కాళ్ళలో ద్రవం పేరుకుపోతుంది దీని వల్ల కాళ్లు ఉబ్బుతాయి. ఇవి సులభంగా పరిష్కరించబడే పరిస్థితులు. మీరు అధిక బరువు, ఊబకాయం లేదా గర్భవతి అయినట్లయితే, మీరు తరచుగా కాళ్ళ వాపును కూడా గమనిస్తారు. ఎందుకంటే పై నుండి వచ్చే ఒత్తిడి మీ కాళ్ళలోకి ద్రవాన్ని క్రిందికి నెట్టివేస్తుంది.

నిరంతర కాలు వాపు, అయితే, అంతర్లీన వైద్య పరిస్థితికి హెచ్చరిక సంకేతం కావచ్చు: గుండె వ్యాధి లి దీర్ఘకాలిక సిరల లోపం, డీప్ వెయిన్ థ్రాంబోసిస్, గుండె వాపు (పెరికార్డిటిస్), మధుమేహం, కిడ్నీ వ్యాధి లేదా మూత్రపిండ వైఫల్యం, ఊపిరితిత్తుల రక్తపోటు మూత్రపిండాల పాత్ర రెండు మూత్రపిండాలు రక్తం నుండి అదనపు నీరు మరియు వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయడానికి "నెఫ్రాన్స్" అని పిలువబడే నిర్మాణాలను ఉపయోగిస్తాయి. అవి మూత్రాన్ని ఏర్పరుస్తాయి. ద్రవ సమతుల్యతను నియంత్రించడం ద్వారా, కిడ్నీలు మొత్తం శరీరంలో సోడియం, పొటాషియం, భాస్వరం మరియు కాల్షియం స్థాయిలను కూడా నియంత్రిస్తాయి. ప్రక్రియ సమర్థవంతంగా పనిచేయడానికి, మూత్ర పిండాలు సరైన ఒత్తిడిలో తగినంత రక్త ప్రవాహాన్ని పొందాలి. కిడ్నీకి దారి తీసే ధమనులు పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌తో బాధపడుతున్నట్లయితే లేదా దీర్ఘకాలిక సిరల లోపం వంటి రక్త ప్రవాహం మందగించినట్లయితే, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేవు.

కిడ్నీ వ్యాధికి కారణమేమిటి, సమస్యలు ఏమిటి? 2015-2017 నుండి 76% కిడ్నీ ఫెయిల్యూర్ కేసులలో ప్రాథమిక రోగ నిర్ధారణ మధుమేహం లేదా అధిక రక్తపోటు, ప్రస్థితులు అనుసంధానించబడి ఉన్నాయని సూచిస్తున్నాయి. మీకు మూత్రపిండ వ్యాధి ఉన్నట్లయితే, లక్షణాలు ఉన్నా లేదా లేకపోయినా, మీకు హృదయ సంబంధ వ్యాధులు మరియు మరణాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అదనంగా, రక్తపోటు చాలా ఎక్కువగా పెరిగితే హృదయ సంబంధ వ్యాధులు మూత్రపిండాల వ్యాధికి కారణమవుతాయి. వ్యాధి ముదిరే వరకు చాలా మందికి లక్షణాలు ఉండవు. కానీ అవి సంభవించినప్పుడు, అవి తరచుగా రక్తంలో వ్యర్థ పదార్థాల పేరుకుపోవడం వల్ల ఉంటాయి. మీరు రక్తపోటుతో పాటు రక్తహీనత, బలహీనమైన ఎముకలు, పోషకాహార లోపం మరియు నరాల మరియు రక్తనాళాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. సమస్యలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ అవి చివరికి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. కిడ్నీలు విఫలమైన తర్వాత, మీరు సజీవంగా ఉండటానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాలి.

కిడ్నీ- కాళ్ల వాపు మధ్య సంబంధం ఏంటి? మూత్రాన్ని వడపోసే నెఫ్రాన్‌లకు నష్టం జరగడం వల్ల నెఫ్రోటిక్ సిండ్రోమ్ అని పిలిచే వ్యాధి బారిన పడతారు. మీ రక్తంలో ప్రోటీన్ అల్బుమిన్ స్థాయిలు తగ్గడం మరియు మూత్రంలో స్థాయిలు పెరగడం వలన ద్రవం పేరుకుపోతుంది. సాధారణంగా చీలమండలు మరియు పాదాల చుట్టూ ఎడెమా ఏర్పడుతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండం అల్బుమిన్ మూత్రంలోకి ప్రవేశించనివ్వదు.

రెండు పరీక్షలతో కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు: 1. రక్త పరీక్ష: రక్త పరీక్ష ద్వారా క్రియేటినిన్ కాన్సన్ ట్రేషన్ ను గుర్తించవచ్చు. మూత్రపిండాల పనితీరు తగ్గితే, క్రియేటినిన్ పెరుగుతుంది. 2. మూత్ర పరీక్ష: మూత్రంలో అల్బుమిన్ ఎంత ఉందో గుర్తించవచ్చు. దీని వల్ల మూత్రపిండాలు మూత్రాన్ని సక్రమంగా వడపోస్తున్నాయో లేదో తెలుసుకోవచ్చు. మీరు కాళ్ల వాపును గమనించినట్లయితే కారణాన్ని గుర్తించడానికి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. సమగ్ర వాస్కులర్ కేర్ అనేది మీ రక్త ప్రసరణ వ్యవస్థలోని ఏ భాగాలను ప్రభావితం చేస్తుందో నిర్ధారించడానికి సమగ్ర వాస్కులర్ పరీక్షను అందిస్తుంది. మూత్రపిండ వ్యాధి పాక్షికంగా కారణమా లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్షలు అవసరం అవుతాయి.

కనుబొమ్మలు మరింత ఆకర్షణీయంగా కనిపించడం ఎలా?



ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కనుబొమ్మల పాత్ర ముఖ్యమైనది. కనుబొమ్మలు లేని ముఖాన్ని ఊహించుకోవడానికి కూడా ఇష్టపడను. చిన్న వెంట్రుకలు ఉన్నా, ఒత్తుగా కనుబొమ్మలు ఉన్నాయనేది అందరి కోరిక. ముఖం యొక్క మొత్తం అందాన్ని సులభంగా మార్చగల భాగం కనుబొమ్మ!

మీరు మేకప్ వేసుకునే వారైతే, మరింత మెరుగ్గా కనిపించేలా రాయవచ్చు. ప్రతి ఒక్కరికీ భిన్నమైన కనుబొమ్మల డిజైన్ ఉంటుంది. కొన్ని సహజంగా ఆకర్షణీయంగా ఉంటే, చాలా మంది అందంగా కనిపించడానికి పార్లర్‌కు వెళ్లాలి.

1. వంపు లేని కనుబొమ్మలు వంపు లేని కనుబొమ్మల కంటే ఎక్కువ బాధించేది బహుశా ఏమీ లేదు. మీ నుదురులో వంపు లేనప్పుడు, మీ ముఖం ఎల్లప్పుడూ భావరహితంగా కనిపిస్తుంది.

దీనికి మంచి పరిష్కారం: కనుబొమ్మ పెన్సిల్‌ను మీ కనుపాప వెలుపలి అంచుతో సమలేఖనం చేయడం ద్వారా మీ కనుబొమ్మ యొక్క తగిన వంపును గుర్తించండి. అప్పుడు, మీరు ఈ ఆర్చ్ పాయింట్ క్రింద నుండి కనుబొమ్మను ఆకృతి చేయడం ప్రారంభించాలి. సహజంగా కనిపించేలా మీ కనుబొమ్మల ఆకారాన్ని నిర్ధయించ చండి. అవి కనురెప్పల నుండి దూరంగా ఉంటే, వాటి పెరుగుదల దిశలో వెంట్రుక లను విడిగా లాగండి, ఇది సహజంగా కనిపిస్తుంది. మీరు దీన్ని మొదటిసారి ప్రయత్నిస్తుంటే, కనుబొమ్మల సహజ ఆకృతిని గుర్తించడానికి నిపుణుల సలహా పొందండి.

2. చాలా చిన్న కనుబొమ్మలు మీ కనుబొమ్మల ప్రారంభ దశల్లో బయటకు వచ్చే చిన్న వెంట్రుకలు మీకు లేకుంటే, వాటికి మేక్‌ఓవర్ ఇవ్వడానికి ఇది సమయం. మీ కనుబొమ్మలను సులభంగా ఎలా ఆసక్తికరంగా మార్చుకోవాలో ఇక్కడ చిట్కాలు ఉన్నాయి: మీ ముక్కు కొన నుండి వరుసలో ఉంచడం ద్వారా మీ నుదురు కోసం సరైన ప్రారంభ బిందువును కనుగొనండి మరియు మృదువైన, చక్కటి చిట్కా నుదురు పెన్సిల్‌తో తేలికపాటి, ఈకలతో కూడిన స్ట్రోక్‌లను సృష్టించండి. మీ కనుబొమ్మల అంచుకు కొద్దిగా ఫ్లిక్ జోడించడం మర్చిపోవద్దు. అదే రంగు యొక్క కనుబొమ్మ పాడి వాటి మధ్య అంతరాలను పూరించడానికి మరియు మరింత సహజమైన రూపాన్ని సృష్టించడానికి కూడా సహాయపడుతుంది. చాలా పొట్టి కనుబొమ్మల కోసం, శాశ్వత పరిష్కారం పొందడానికి హైబ్రో పొడిగింపులను ఎంచుకోండి.

3. చిన్న/సన్నని కనుబొమ్మలు చిన్న వెంట్రుకలు, సన్నని కనుబొమ్మలు లేదా అసమాన కనుబొమ్మలు కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ చికాకు కలిగించేది. కానీ, కొన్ని సింపుల్ ట్రిక్స్‌తో మీరు ఈ సన్నని కనుబొమ్మ సమస్యను త్వరగా పరిష్కరించుకోవచ్చు. నిమిషాల్లో లష్ కనుబొమ్మలను ఎలా పొందాలో ఇక్కడ చిట్కాలు ఉన్నాయి: మీ కనుబొమ్మ జుట్టు రంగుకు సరిపోయే బ్రష్ మరియు ఐబ్రో పౌడర్ తీసుకోండి. బ్రష్ యొక్క విస్తృత ముగింపును ఉపయోగించి, కనుబొమ్మల అసమాన ప్రాంతాలను పూరించడం ప్రారంభించండి. అలాగే, బ్రష్ యొక్క కొనతో కనుబొమ్మల అంచులను అలంకరించండి. మీరు కనుబొమ్మ పెన్సిల్‌ను ఉపయోగిస్తుంటే, సున్నితంగా మరియు సహజమైన ఆకృతి కోసం చాలా తేలికగా వర్తించండి. నేరుగా నుదురు గీతను గీయడానికి బదులుగా, మృదువైన చేతితో చిన్న గీతలను సృష్టించండి. చర్మానికి వ్యతిరేకంగా పెన్సిల్‌ను చాలా గట్టిగా నొక్కవద్దు.

4. చాలా పొడవైన కనుబొమ్మలు కనుబొమ్మలు పొడవాటి తోకలను కలిగి ఉంటే, ముఖం మొత్తం వంగిపోయి కనిపిస్తుంది. అందువల్ల, కనుబొమ్మలను సరైన రీతిలో ఆకృతి చేయడానికి సరైన నుదురు రిడ్జ్ ముఖ్యం. ఆకర్షణీయమైన కనుబొమ్మ అంచును ఎలా తయారు చేయాలో ఇక్కడ ఉంది: పెన్సిల్‌ను నేరుగా మీ మీద ముక్కు, ముందు పట్టుకుని, విశ్రమించి కదిలించండి. మీరు దానిని మీ కనుబొమ్మ ప్రారంభం నుండి చివరి వరకు గుర్తు పెట్టండి. అదే డిజైన్‌లో, ఐబ్రో పెన్సిల్ లేదా ఐబ్రో కలర్‌ని ఉపయోగించి కనుబొమ్మలను నేచురల్ లుక్ కోసం గీయండి.

ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధికి సంకేతం కావొచ్చు!

మన శరీరంలో కిడ్నీ చాలా ముఖ్యమైన అవయవం. మూత్రం రూపంలో శరీరంలో ఉండే చెడు పదార్థాలు, రసాయనాలను తొలగించడం దీని ముఖ్యమైన పని. కానీ, మూత్రపిండంలో ఏదైనా తేడాలు కనిపిస్తే.. వ్యాధుల బారిన పడేందుకు సంకేతాలుగా గుర్తించాలి. మూత్రపిండాల్లో చిన్న తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీన్నే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ అంటారు. సకాలంలో చికిత్స చేయకపోతే, పరిస్థితి తీవ్రంగా మారడం ప్రారంభమవుతుంది. అయితే ఈ సమస్యను సకాలంలో గుర్తించడం వల్లనే నియంత్రించే అవకాశం ఉంది.

గత కొన్నేళ్లుగా పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇది ఏ వయసులోనైనా జరగవచ్చు. ఈ వ్యాధిలో మూత్రపిండంలో తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీనిలో ద్రవం కూడా నిండి ఉంటుంది. కొన్నిసార్లు పొక్కులు కూడా రావచ్చు. ఇలా జరిగితే కిడ్నీ పని చేసే సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించకపోతే కిడ్నీ ఫెయిల్యూర్‌కు



దారితీస్తుందని న్యూరాలజిస్ట్ డాక్టర్ హిమాన్షు శర్మ తెలిపారు. ఈ పరిస్థితిలో డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడికి కూడా అవకాశం ఏర్పడుతుంది.

ఈ వ్యాధి రావడానికి నిర్దిష్ట కారణాలేమీ లేవని డాక్టర్ తెలిపారు. ఇది జన్యుపరమైన వ్యాధి, ఇది ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తుందని తెలిపారు. PKD సోకిన వ్యక్తులు కూడా కాలేయం, ప్యాంక్రియాస్‌తో సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రక్తపోటు ఉన్నవారికి పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి.. ఈ వ్యాధి లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తుంటారు. 40 ఏళు దాటిన తర్వాత శరీరంలో సమస్యలు పెరుగుతాయి. ఆ సమయంలో పీకేడీ లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు ఇవే..

పొత్తికడుపు పెరగడం, మూత్రంలో రక్తం, నిరంతర వెన్నునొప్పి, తరచుగా మూత్ర విసర్జన.

ఇలాంటి వారు ప్రమాదంలో పడ్డట్లే..

ఒక వ్యక్తి కుటుంబంలో PKDతో బాధపడుతున్నట్లయితే, ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీలో తిత్తులు ఏర్పడటంలో ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. సకాలంలో చికిత్స చేస్తే, ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. సరైన సమయంలో చికిత్స పొందడం ద్వారా తిత్తుల సమస్య నయమవుతుంది. కానీ, రోగి దాని గురించి అజాగ్రత్తగా ఉంటే, రాబోయే కొన్నేళ్లలో కిడ్నీ కూడా పాడయ్యే అవకాశం ఉంటుంది.

అధిక రక్తపోటు ఉన్నవారు నవరాత్రులలో ఈ ఉప్పును తీసుకోకండి.. లేదంటే బీపీ పెరగవచ్చు

సోమవారం నుంచే నవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. నవరాత్రులలో తొమ్మిది రోజులు దుర్గా దేవి భక్తులు ఉపవాసం ఉండి అమ్మవారిని పూజిస్తారు. ఈ సమయంలో కొందరు భక్తులు రెండు రోజులు, మరికొందరు తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. ఆరోగ్యవంతమైన వ్యక్తికి ఉపవాసం మేలు చేస్తుంది. కానీ అనారోగ్యంతో ఉన్నవారికి ఇది సమస్యను పెంచుతుంది. ఈ సమయంలో చాలా మంది పండ్లు మాత్రమే ఆహారంగా తీసుకుని ఉంటారు. చాలా మంది పండ్లు రుచిగా ఉండేందుకు చాట్ మసాలా లేదా సాల్ట్‌ను ఎక్కువగా తీసుకుంటారు. పండ్లలో ఉప్పు, చక్కెర తీసుకోవడం వల్ల రక్తపోటు బాధితులకు సమస్య మరింత పెరుగుతుంది.

నవరాత్రులలో అధిక రక్తపోటు ఉన్నవారు ఉప్పు తీసుకుంటే.. కాస్త ఆలోచించి తీసుకోవాలి. ఆహారంలో ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు ఉన్న రోగులు నవరాత్రులలో ఉప్పును ఎలా తీసుకోవాలో

తెలుసుకుందాం.. తద్వారా బిపి అదుపులో ఉంచుకోవచ్చు.

అధిక రక్తపోటు ఉన్న రోగులు నవరాత్రులలో ఉప్పు ఎలా తీసుకోవాలి: ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, నవరాత్రులలో తరచుగా ఉప్పు, చాట్ మసాలా, రాక్ సాల్ట్, నాన్ సాల్ట్ తీసుకుంటారు. ఈ లవణాలన్నీ అయోడైజ్ చేయని లవణాలు. ఈ లవణాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ ఉప్పులో ఎక్కువ పొటాషియం ఉంటుంది. ఇది గుండెకు మంచిది కాదు.

దీన్ని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ చెడిపోతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారికి ఈ ఉప్పు మరింత హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ ట్రబుల్ పెరుగుతుంది. మీరు పండ్లపై ఉప్పు తినాలనుకుంటే సాధారణ ఉప్పును వాడండి.

రక్తపోటును నియంత్రించడానికి ఈ క్రింది పండ్లను తినండి:

WHO ప్రకారం, మనం రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదు. మీరు అధిక రక్తపోటు ఉన్న రోగి అయితే, ఉపవాస సమయంలో 150 నుండి 200 గ్రాముల పండ్లను తినండి. ఈ పండ్లలో రాతి ఉప్పు కలవద్దు. మీరు ఈ సమయంలో ఉప్పు తినాలనుకుంటే.. రెండు నుంచి మూడు గ్రాముల ఉప్పు మాత్రమే తినండి. పండ్లతో నిమ్మరసం తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. మీరు దోసకాయలను పండ్లతో తింటారు. ఎక్కువసేపు ఆకలితో ఉండకండి, ఎప్పుడో ఒకసారి ఏదో ఒకటి తింటూ ఉండండి.

ఇలాంటి గుర్తులున్న మందులు కొంటున్నారా.. అయితే, జాగ్రత్త.. రిస్క్ తీసుకుంటున్నట్లే

చాలా మంది జలుబు, జ్వరం, నొప్పి ఉన్నప్పుడు ఏదైనా మెడికల్ స్టోర్ నుంచి మందులు తీసుకుంటుంటారు. అంటే వైద్యుల సలహా లేకుండానే మందులు వాడుతుంటారు. మనం తీసుకునే మందు గురించి ప్యాకెట్ వెనుక చాలా సమాచారం ఇందనే విషయం చాలా కొద్ది మంది మాత్రమే గమనిస్తుంటారు. మెడిసిన్ ప్యాకెట్ వెనుక భాగంలో దానిపై RX, NRX, XRX అని రాసి ఉంటుంది.

మందుల ప్యాకెట్ వెనుక RX అని ఎందుకు రాసి ఉంది?

మందుల ప్యాకెట్‌పై వివిధ రకాల గుర్తులు ఉంటాయి. ఈ గుర్తులు ఊరికే ఇవ్వలేదు. వాటి కారణంగా, ఔషధం వినియోగానికి సంబంధించిన సూచనలు కూడా ఉన్నాయి. ఇటువంటి గుర్తుల్లో Rx కూడా ఒకటి. %=ఇ% అని రాసి ఉంటే ఇటువంటి ఔషధాన్ని డాక్టర్ సలహా ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలి. అదేమిటంటే మీరు ఒక ఔషధం కొనుగోలు చేస్తున్నప్పుడు, ఔషధం ప్యాకెట్‌పై ఇలాంటి గుర్తు కనిపిస్తే, మీరు డాక్టర్ సలహా లేకుండా అలాంటి మందులను కొనుగోలు చేయకూడదని గుర్తించాలి.

NRX, XRX గుర్తులు..

మెడిసిన్ ప్యాకెట్ వెనుక ఎన్‌ఆర్‌ఎక్స్ గుర్తు రాసి ఉంటే, ఇటువంటి మందులను సూచించడానికి లైసెన్స్ ఉన్న వైద్యులు మాత్రమే ఇలాంటి మందులను సూచించగలరని అర్థం. ఇటువంటి ఔషధం ఏదైనా మెడికల్ స్టోర్ ద్వారా ఇచ్చినా, మీరు ఈ ఔషధాన్ని కొనుగోలు చేయకూడదు. అది చెడు పరిణామాలను కలిగిస్తుంది.

టీడీపీ నుంచి దగ్గుబాటి కుమారుడి పోటీ

టీడీపీ అధినేత చంద్రబాబు వచ్చే ఎన్నికల దిశగా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. గతం కంటే భిన్నంగా కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. రానున్న ఎన్నికలు టీడీపీకి - వ్యక్తిగతంగా చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. దీంతో..ప్రతీ సీటు విషయంలోనూ చంద్రబాబు అచి తూచి అడుగులు వేస్తున్నారు. నిత్యం నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తూ చర్చల్లో ఉన్న అంశాలపైన క్లారిటీ ఇస్తున్నారు. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో యువతకు 40 శాతం సీట్లు ఇవ్వనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. సీనియర్లు ఈ విషయంలో పెద్ద మనసుతో సహకరించాలని సూచించారు.

కీలక నిర్ణయాలు తీసుకుంటున్న చంద్రబాబు తాజాగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తిరిగి టికెట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దీంతో..2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి 23 మంది గెలవగా, అందులో నలుగురు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇదే సమయంలో పార్టీలో చేరికల పైన చంద్రబాబు వేచి చూసే ధోరణితో వ్యవహరిస్తున్నారు. అందులో భాగంగా.. ఇప్పుడు ప్రకాశం జిల్లాలో సీట్ల కేటాయింపు పైన చంద్రబాబు క్లియర్ గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో ప్రకాశం జిల్లా నుంచి నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అందులో చీరాల నుంచి గెలిచిన సీనియర్ నేత కరణం బలరాం పార్టీకి దూరంగా ఉంటూ..వైసీపీకి దగ్గరయ్యారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నుంచి తన కుమారుడిని ఎన్నికల బరిలో దించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో చీరాల వైసీపీలో ఇద్దరు టికెట్ కోసం రేసులో ఉన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిన ఆమంచి కృష్ణ మోహన్ తో పాటుగా పోటుల సునీత టికెట్ ఆశిస్తున్నారు.

దగ్గుబాటి వారసుడి ఎంట్రీ పై పరోక్షంగా టీడీపీ అధినేత చంద్రబాబు - దగ్గుబాటి వెంకటేశ్వర రావు మధ్య తిరిగి సత్సంబంధాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే దగ్గుబాటి తనయుడు హితేష్ పోటీ చేస్తారనే ప్రచారం సాగింది. గత ఎన్నికల సమయంలోనే హితేష్ వైసీపీ నుంచి పర్చూరు అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినా, ఆయన పొరసత్వ అంశం కారణంగా సాధ్యపడలేదు. వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి తనయుడు టీడీపీ నుంచి పోటీ ఖాయమనే వాదన తెర మీదకు వచ్చింది. ఇప్పుడు ఇదే అంశం పైన చీరాల టీడీపీ నేతలు పార్టీ అధినేత వద్ద స్పష్టత కోరారు. చీరాల పార్టీ సమీక్షలో భాగంగా నియోజకవర్గ నేతలతో చంద్రబాబు సమీక్ష చేసారు. పార్టీలో చేరికల అంశం పైన చర్చలు జరిగాయి. అదే సమయంలో చీరాల పార్టీ ఇంఛార్జ్?గా కొండయ్యను కొనసాగిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీలో ఎవరు చేరినా.. కొండయ్యతో కలిసి పని చెయ్యాల్సిందే అని ఆయన తేల్చిచెప్పారు.

కొండయ్యకే చీరాల ఇంఛార్జ్ బాధ్యతలు ఇతర పార్టీల నుంచి నేతలు వస్తున్నారని.. వారికే టిక్కెట్లు ఇవ్వడం అనే చర్చను చంద్రబాబు కొట్టిపారేశారు. దీని ద్వారా దగ్గుబాటి కుమారుడు పార్టీలో చేరబోతున్నారని..ఆయనకు చీరాల టికెట్

ఇస్తారనే ప్రచారానికి చంద్రబాబు ముగింపు పలికారు. ఇప్పటి వరకు పార్టీ కోసం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు తేల్చి చెబుతున్నారు. కొంత మంది ఇంఛార్జ్ లు తమకే పార్టీ టికెట్ ఖరారైందని ప్రచారం చేసుకోవటం పైనా టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం తో ఉంది. ఇటువంటి ప్రచారం సహించేది లేదని ఇంఛార్జ్ లకు స్పష్టం చేస్తోంది. ఇక, మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలను పూర్తి చేసిన తరువాత కొత్త కార్యచరణ ప్రకటించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు సిద్ధమవుతున్నారు.

ఐదో రోజు: లలితా దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తుంది. నైవేద్యంగా దద్యోజనం సమర్పించుకుంటారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు తెలిపారు. బుధవారం ఆయన జిల్లా ఆసుపత్రి ని సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్. వాగ్దేవితో కలిసి ఆసుపత్రిలో పలు విభాగాలను పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నవజాత శిశువు ల ప్రత్యేక చికిత్సా విభాగంలో అందిస్తున్న చికిత్సను ఆ విభాగపు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి న్యూట్రిషన్ రీహేబిలిటేషన్ కేంద్రాన్ని పర్యవేక్షణ చేసి అక్కడ పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారాన్ని, వారి తల్లులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తలసేమియా వైద్య సేవలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ రికార్డులను పరిశీలించి తలసేమియా మరియు సికిల్ సెల్ రక్తహీనత రోగులకు ఇస్తున్న మందులు , చికిత్సా విధానాన్ని పరిశీలించారు. పి.పి. యూనిట్ విభాగాన్ని సందర్శించి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్న వారిని పర్యవేక్షణ చేసి వారికి ఇస్తున్న సేవలగూర్చి వైద్యులు డాక్టర్ విజయ్ మోహన్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రాంతాల వారీగా కూడా ఈ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స లు అమలు జరపాలని అందుకు గల కార్యాచరణ ప్రణాళికలు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వంట గ్యాస్ సిలిండర్లపై లిమిట్ విధించబోతున్న కేంద్రం?

వంట గ్యాస్ సిలిండర్లపై లిమిట్ ను విధించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. మీడియాలో వస్తున్న కథనాలు నిజమే అయితే... ఒక కుటుంబం సంవత్సరానికి గరిష్ఠంగా 15 సిలిండర్లు మాత్రమే పొందగలుగుతుంది. నెలకు రెండుకు మించి సిలిండర్లను పొందలేరు. ఇప్పటివరకైతే ఎల్పీజి సిలిండర్లపై ఎలాంటి కోటా లేకపోవడం గమనార్హం. ఒకవేళ ఎవరికైనా ఒక నెలలో రెండుకు మించి సిలిండర్లు అవసరమైతే... ఆ అవసరానికి సంబంధించిన డాక్యుమెంట్లను చూపించాల్సి ఉంటుంది.

ఇప్పటికే పెరిగిన గ్యాస్ ధరలతో సామాన్యుడు అల్లాడిపోతున్నాడు. గత ఐదేళ్ల కాలంలో 58 సార్లు గ్యాస్ ధరలు పెరిగాయి. కేంద్ర పెట్రోలియం శాఖ అధికారిక డేటా ప్రకారం... 2017 ఏప్రిల్ 1 నుంచి 2022 జూలై 6 వరకు గ్యాస్ సిలిండ్ ధర 45 శాతం పెరిగింది. 2017 ఏప్రిల్ లో ఎల్పీజి సిలిండర్ రూ. 723గా ఉండగా 2022 జూలై నాటికి రూ. 1,053కి పెరిగింది. అయితే సిలిండర్ ధరలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటాయి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే వ్యాట్, రవాణా ఛార్జీల కారణంగా సిలిండర్ ధరలో వ్యత్యాసం ఉంటుంది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక మలుపు ?

గడచిన ఎనిమిది నెలలుగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తొందరలోనే కీలక మలుపు తిరగబోతోందా ? క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే అందరికీ ఇదే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంతకీ విషయం ఏమిటంటే ఒకవైపు యుద్ధం జరుగుతున్నా మరోవైపు రష్యా ఉక్రెయిన్లోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. రష్యాలో కలిసిపోవాలని కోరుకునే విషయంలో ఉక్రెయిన్ లోని నాలుగు ప్రాంతాల్లో జనాభిప్రాయాన్ని రష్యా సేకరించింది.

ఉక్రెయిన్ కు ఎంతో కీలకమైన డోనట్స్క్, జపారిజియా ఖేర్సన్ లుహాన్స్క్ నగరాల్లో రష్యా ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. 23-27 తేదీల మధ్య జరిగిన అభిప్రాయాల సేకరణలో అత్యధికులు రష్యాలో కలవాలని కోరుకుంటున్నట్లు తేలిందని రష్యా అనధికారిక లీకులిచ్చింది. దాంతో అమెరికా నేతృత్వంలోని నాటో దేశాలు రష్యాపై మండిపోతున్నాయి. పై నాలుగు ప్రాంతాలను రష్యా తనలో కలిపేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవంటూ హెచ్చరిస్తున్నాయి.

దీనికి కారణం ఏమిటంటే అమెరికాతో పాటు రుమేనియా పోలండ్ బెలారస్ లాంటి దేశాలకు పై ప్రాంతాలు ఎంతో కీలకమైనవి. ఉక్రెయిన్లోని ఖేర్సన్ అతి ముఖ్యమైన ఓడరేవు నగరం. ఉక్రెయిన్ ద్వారానే కొన్ని దేశాల తమ ఉత్పత్తులను ప్రపంచదేశాలకు పంపుతున్నాయి.

ఇపుడు గనుక రెఫరెండం పేరుతో రష్యా పై ప్రాంతాలను తనలో కలిపేసుకుంటే పై దేశాలకు ఇబ్బందులు మొదలవుతాయి. అందుకనే రష్యా చర్యను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. రెండు మూడ్రోజుల్లో ప్రజాభిప్రాయం ప్రకారం పై నాలుగు ప్రాంతాలను రష్యాలో కలిపేసుకోబోతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటిస్తారని అనుకుంటున్నారు.

ఆ ప్రకటనను ఎలాగైనా అడ్డుకోవాలన్నదే అమెరికా నాటో దేశాల ప్రయత్నాలు. పుతిన్ గనుక ప్రకటన చేసేస్తే వెంటనే రష్యా సైన్యం పై ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసేసుకుంటాయి. అప్పటి నుంచి అధికారికంగా ఉక్రెయిన్లోని నాలుగు కీలక నగరాలు రష్యాలో కలిసిపోతాయి.

తమ ప్రయత్నాలను గనుక అమెరికా నాటో దేశాలు అడ్డుకుంటే అణ్యస్త్రాలను ప్రయోగించేందుకు వెనకాడేది లేదని గతంలోనే పుతిన్ హెచ్చరించారు. ఆ హెచ్చరికలే నిజమైతే ప్రపంచ దేశాల పరిస్థితి చాలా అన్యాయమైపోతుంది.

గ్రంథాలయం జిల్లా శాఖ నూతన కార్యవర్గ సంఘం ఎన్నిక

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. దొల్లు పారినాయుడు అధ్యక్షతన జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఎన్నికలలో గ్రంథాలయ సంఘ జిల్లాశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజి, అధ్యక్షులుగా టి.శివ కేశవరావు, ఉపాధ్యక్షులు గా బి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గా సిహెచ్.శ్రీనివాస రావు, కార్యదర్శి గా ఎం.ఆప్పారావు, కార్యవర్గ సభ్యులు గా ఆకుల రాజు ప్రిన్సిపల్ జి.జేసి, పార్వతీపురం, జి. సోమేశ్వర రావు జి.రాజేష్ కుమార్ కె.రవి ఎన్నిక కాబడినట్టు అధ్యక్షులు టి. శివకేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీకాకుళం జిల్లాలో హల్‌చల్ చేసిన భారీ కింగ్ కోబ్రా

పాములంటే చాలా మందికి భయం ఉంటుంది. అక్కడ పాము ఉందంటే అటు పక్కకు వెళ్లరు. చిన్న పాములకే మనం ఇంతగా భయపడితే కింగ్ కోబ్రా లాంటి పామును దగ్గరగా చూస్తే ప్రాణాలే పోతాయి. అయితే ఇండియాలో కింగ్ కోబ్రాలు చాలా తక్కువ. అందులో మన తెలుగు రాష్ట్రాల్లో చాలా తక్కువగా కింగ్ కోబ్రాలు ఉంటాయి. తాజాగా ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో ఓ కింగ్ కోబ్రా హల్ చల్ చేసింది.

ఐనల : శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం ముండ్లా గ్రామంలో నుమారు 12 అడుగుల కింగ్ కోబ్రాను చూసిన జనం హడలిపోయారు. ఈ రాచ నాగు గ్రామానికి చెందిన దుర్యోదన చౌదరి ఇంట్లోకి వచ్చింది. బుసలు కొట్టడంతో ఇంట్లో ఉన్నవారంతా భయంతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు వెంటనే సోంపేటలో పాములు పట్టేవారికి సమాచారం అందించారు.

విష సర్పాలు : వారు వచ్చి 12 అడుగుల కింగ్‌కోబ్రాను చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ పామును అటవీశాఖ అధికారుల సమక్షంలో అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఇటీవల మండల పరిధిలోని బొగాబెణి, జలతంత్రకోట, కుంబరినౌగాం, ముండ్లా, పోలేరు తదితర అటవీ ప్రాంతాల్లో కింగ్ కోబ్రాలు, విష సర్పాలు, బీరీ కొండ చిలువలు సంచరిస్తున్నాయని అటవి అధికారులు తెలిపారు.

దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. కింగ్ కోబ్రా విషానికి పవర్ ఎక్కువగా ఉంటుందట. ఇది కాటు వేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉందని చెబుతున్నారు. కింగ్ కోబ్రా పట్టుకునే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

పాకిస్థాన్‌లో కాల్పులు: చైనీయుడు మృతి

కరాచీ: పాకిస్థాన్‌లోని కరాచీలో రద్దీగా ఉండే మార్కెట్‌లో గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో ఒక చైనా జాతీయుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు గాయపడ్డారు. నివేదికల ప్రకారం, దుండగులు టెంటల్ క్లినిక్ లోపల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారని, మరో ఇద్దరిని స్థానిక ఆసుపత్రికి తరలించారని, వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసు అధికారి తెలిపారు. ఈ ముగ్గురూ చైనా జాతీయులు కావడం గమనార్హం.

బాధితులను 25 ఏళ్ల రోనిల్‌డి రైమండ్ చా, 72 ఏళ్ల మార్నేడ్, 74 ఏళ్ల రిచర్డ్‌గా పోలీసులు గుర్తించారు. తాజాగా ఘటనపై చైనా అగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఘటనలు సహించబోమని హెచ్చరించింది.

పాకిస్థాన్‌లో చైనా జాతీయులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడుల్లో ఇది తాజా ఘటన. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూనివర్సిటీ ఆఫ్ కరాచీ (కేయూ) కన్ఫ్యూషియస్ ఇనిస్టిట్యూట్ ప్రధాన ద్వారం వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో ముగ్గురు చైనీయులు మరణించారు. కేయూ ఆత్మాహుతి దాడి తర్వాత చైనా ఇస్లామాబాద్‌కు గట్టి హెచ్చరిక చేసింది. "చైనీయుల రక్తాన్ని వృథాగా చిందించలేము, ఈ సంఘటన వెనుక ఉన్నవారు ఖచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారు" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అన్నారు.

నిషేధిత బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎలఎ) లింక్స్ మజిద్ బ్రిగేడ్.. కరాచీ విశ్వవిద్యాలయంలో చైనా-నిర్మిత కన్ఫ్యూషియస్ ఇన్స్టిట్యూట్ (స్థానిక విద్యార్థులకు చైనీస్ భాషను బోధించే లాభాపేక్షలేని సంస్థ) సమీపంలో జరిగిన దాడికి బాధ్యత వహించింది.

జేఎన్‌టీయూకేలో కోవిడ్ వ్యాక్సిన్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా జెఎన్‌టియుకె డిస్పెన్సరీ నందు కోవిడ్ బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె యూనివర్సిటీ మరియు యుసిఇకెలోని 76మంది బోధన, బోధనేతర సిబ్బందికి బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు డా.కె.దుర్గాగంగారావు, శ్రీమతి కె.రూప్సిలక్ష్మి, బి.లక్ష్మీమానస, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాయగడ రోడ్డు వరకు మరమ్మత్తులు చేపట్టాలని నిరసన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): తక్కణమే గుంతలుగా ఏర్పడిన రోడ్డు మరమ్మతుల చేపట్టాలని జనసేన పార్టీ పార్టీ నాయకులతో కలిసి వ్యాపారవర్తక సంఘాలు నిరసన ర్యాలీ చేపట్టారు.పాత బస్టాండ్ సమీపంలో జనసేన పార్టీ నాయకుడు గొర్లి చంటి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీపాత బస్టాండ్ నుంచి రాయగడ రోడ్డు వరకు గుంతలు గా ఉన్న రోడ్డును తక్షణమే మరమ్మతులు చేపట్టి గుంతలను పుర్చులని. డిమాండ్ చేశారు..ఆర్ అండ్ బి .అధికారులు కు ఫిర్యాదు చేసిన కూడా తూతు మాత్రంగా చర్యలు చేపడుతున్నారని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు...గుంతలలో పాడి ఇసుక.. వేయడంతో దుమ్ము రూళి రావడంతో చుట్టుపక్క వ్యాపారస్తులు ప్రయాణకులు ఇబ్బంది పడుతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలలో పడి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని. ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి



శ్రీకాకుళం: మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనాన్ని రద్దు చేయాలని, అన్ని పాఠశాలలలో తెలుగు ఆంగ్ల మాధ్యమాలు కొనసాగించాలని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు జీవో నెంబర్ 117 లోని అనంగతాలను తొలగించాలని, ఏపీటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి డిమాండ్ చేశారు. ఈరోజు ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ఉపన్యసించారు, ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తీరాలని భానుమూర్తి పేర్కొన్నారు. గురుకుల సొసైటీలు, మోడల్ స్కూల్స్, కె.జి.బి.విలలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానాలను రద్దుచేయాలని. అన్ని సొసైటీలను విద్యాశాఖలో విలీనం చేయాలని. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ పేర్కొన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, పంచాయితీరాజ్, మునిసిపల్, గురుకుల పాఠశాలలలో తెలుగు, ఆంగ్లమాధ్యమాలను రెండింటినీ కొనసాగించాలనీ, 11వ పి.ఆర్.సిలో ఫిట్మెంట్టు 27%కి తగ్గకుండా మంజూరు చేయాలనీ, ఏపీటిఎస్ శ్రీకాకుళం రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి, పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలనీ, కరోనాతో మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలనీ, ప్రావిడెంట్ ఫండ్, ఏ.పి.జి.ఎల్.ఐ. డి.ఎ బకాయిలు, సంపాదిత సెలవు, మెడికల్ రీయింబర్స్మెంట్, గత కాలపు ఎరియర్లు మొదలైన వాటిని వెంటనే చెల్లించాలనీ,మునిసిపల్ ఉపాధ్యాయులకు పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలనీ. ప్రధానోపాధ్యాయులకు,డి.డి.ఓ అధికారాలను ఇవ్వాలి. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలనీ ఐ.టి.డి.ఎ పండిట్ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలనీ. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలనీ, సుదూర ప్రాంతాల ఉపాధ్యాయుల సౌలభ్యం కొరకు పలాసలో పదో తరగతి పరీక్షలు కేంద్రాన్ని తెరవాలని పేర్కొన్నారు... సమావేశంలో ఉపాధ్యక్షులు ఏ అప్పలనాయుడు, జి భీమారావు, బి ఢిల్లీ శ్వరరావు, బొడ్డేపల్లి నేతాజి రావు, జిల్లా కార్యదర్శులు చావలి శ్రీనివాస్ దాసరి రామ్మోహనరావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్ వి అనిల్ కుమార్, సదాశివుని శంకరరావు, కె విజయ కుమార్, ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా కళాశాలలో నేడు 1.12కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి పనులకు ఘనంగా భూమి పూజ, శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన రంగాలు అయిన విద్య, వైద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఏడాదికి సుమారుగా 3,500 కోట్లకు పైబడి నిధులను వెచ్చిస్తూ నాడు నేడు పథకంతో ఆయా రంగాలలో సమూల మార్పులు తీసుకు రావడం జరుగుతుంది అని అందులో భాగంగానే ఈరోజు పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల బలిజిపేట మండల కేంద్రము లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సొస్వత ప్రాతిపదికపైన మౌలిక సదుపాయాల కల్పన కొరకు రాష్ట్ర ప్రభుత్వం 1.12 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడమే కాకుండా వాటి అభివృద్ధి పనులకు నేడు తన చేతులు మీదుగా భూమి పూజ నిర్వహించుకోవడం చాలా సంతోష దాయకంగా ఉంది అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలియచేయడం జరిగినది.ముందుగా శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన, ఎమ్మెల్యే కి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు అంతా ఎంతో ఘనంగా ఆహ్వానం పలకడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిదులు, అధికారులు, కళాశాల సిబ్బందితో కలిసి మౌలిక సదుపాయాల కల్పనలో బాగంగా నిర్మాణ పనులకు ఘనంగా శంఖుస్థాపన నిర్వహించుకోవడం జరిగినది. అనంతరం కళాశాలలో విద్యార్థులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మన రాష్ట్ర ప్రభుత్వం మీ తల్లి దండ్రులు కంటే ఎక్కువ బాధ్యత తీసుకుని మీ అందరి చదువుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని అందుకొరకు కోట్లాది రూపాయలు కర్చు చేస్తూ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేయడమే కాకుండా మెరుగైన విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని కావున మీరంతా మరింత బాధ్యతా యుతంగా కష్ట పడి చదువుకుని గొప్ప ప్రయోజకులుగా అభివృద్ధి చెందాలి అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలానే ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అడిగిన ప్రహరీ నిర్మాణం కూడా తప్పక చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. తమ కళాశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న తమ అభిమాన నాయకులు ఎమ్మెల్యే కి అధ్యాపకులు అంతా కలిసి ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవి కుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీ వేలిది సాయిరాం, స్థానిక సర్పంచ్ బండారు రాగలత, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాశాల చైర్ పర్సన్, మండల పార్టీ అధ్యక్షులు ఏ మురళీ కృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు బి సత్యన్నారాయణ మూర్తి, టి ప్రసాద్, ఏ ఏళ్ళం నాయుడు, జి జగన్, పలగర పీఎసీయస్ చైర్మన్ జీ పకీరు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజం - సంసారం - ఓ స్త్రీ

"స్త్రీ" పాత్ర గురించి సమాజంలో భిన్నాభిప్రాయాలున్నాయి. సొసైటీలో ఆడవాళ్ళు స్వేచ్ఛగా తిరగడం, లేదా మనలడంపై పూర్వరోజుల్లో తప్పు భావన ఉండేది. కానీ నేడు "తరాలు - అంతరాలు" తద్వారా "అంతరంగాలు" మారి విధి నిర్వహణ నిమిత్తమైన, లేక జీవితంలో ఎతిన్న రంగాలలో అభివృద్ధి పొందడానికి, రాణించడానికి "స్త్రీ" ఇంటినుంచి బయటకు రావడం జరుగుతోంది. ఒకసారి ఇంటి నాలుగుగోడలు దాటి బయటవ్యక్తులు, వాతావరణంలో కొంతకాలం గడపడం దినచారీ చర్యలో భాగమైపోయింది - నేటితరం ఆడవాళ్ళకు, కాలు బయటపెట్టేవరకు పని - పాట చూసుకుని, బయటనుండీ కూడా కుటుంబసభ్యులకు తరుచుగా ఫోన్లు చేసి గైడ్‌చేస్తూ, తిరిగి వెళ్లిన దగ్గరనుండి మరలా రంగంలో దిగి ...సతమతమవడాన్ని సంతోషంగా స్వీకరిచేదే సహజస్త్రీ.

"స్త్రీ"పాత్రను మరోకోణంలో నుండి ఆలోచించి చూస్తే పాత తరం కంటే నవతరం వారే ఇంటాబయటా శాంత్యేచ్లు అయిపోతున్నారు. కారణం ఇంటి భాద్యతలు నిర్వర్తిస్తూ బయట వివిధ రకాల మనస్తత్వాల మనుషులమధ్య అచితూచి వ్యవహరిస్తూ ఏదో ప్రగతి, పురోభివృద్ధి సాధించాలనే తపనతో మానసికంగా, శారీరకంగా అలిసిపోతోంది. కారణం జగద్విదితం - పోటీతత్వం పెరగడం. ఒకరిని మించి ఒకరు విద్యా, ఉద్యోగం, మీడియా, పత్రికా రంగం, బ్యాంకింగ్, ఉపాధ్యాయ, కంప్యూటర్, రాజకీయ, సేవా, కళారంగాలలో ఉన్నతస్థానానికి చేరుకోవాలని ఆరాటపడేలా చేస్తున్నాయి.

"స్త్రీ" ఇదివరకు వండి వార్చడం, అతిధి అభ్యాగతులను ఆదరించడానికి అంకితమయ్యేది. నేడు ఫాస్ట్‌ఫుడ్, రెస్టారెంట్ల పుణ్యమా అని గెట్ టు గెదర్లు, ఫంక్షన్లు జరిపిన ఆధారపడటం కల్చర్ అయిపొయింది. స్వహస్తాలతో చేసి పెట్టకుండా 'తృప్తి'గురించి ఆలోచించడంలేదు. దానివల్ల ఇవాళారేపు పడతులు ఇతర వ్యాపకాలేమైనా కొరుకుంటున్నారు. కాబట్టి సొసైటీయే స్త్రీ పాత్రకే సోర్స్‌గా మారింది. అగ్గికి ఆద్యం అన్నట్లుగా తండ్రి లేదా భర్త, అఖరికి పిల్లలు ఇలా స్త్రీ పాత్ర చుట్టూ ఉన్న ప్రభావిత పాత్రలు ఆడవారి అంతర్గతాన్ని బలపరుస్తున్నాయి.

"స్త్రీ"ని హెూమ్ మేకర్ అని చెప్పుకోడానికి ఇష్టపడే భర్తకంటేఎలానా ఉద్యోగస్తురాలని చెప్పుకోవాలని, అంతెందుకు పిల్లలుకూడా.... బహుశా ఇదే కొరుకుంటున్నారనిపిస్తోంది. లేని పక్షంలో బయటకు వేళ్లే మనకు టూవీలర్, ఫోర్‌వీలర్‌లలో ఎక్కడ చూసినా ఆఫీసుల్లోనూ,రాజకీయాల్లో కూడా ఇంత ఎక్కువ సంఖ్యలో తారసపడతేమో! కాకపోతే ఈ పరంపరలో ఆరోగ్యాన్ని ఆత్రర్థ చేస్తున్నారు. ఎంతసేపూ పురుషులతో పోటీ పడాలనే తాపత్రయంలో శారీరకంగా తమశక్తిని, పరిధిని పరిగణలోకి తీసుకునే తీరుబడిలేదు.

"స్త్రీ" వివాహానికి ముందు తండ్రి, పెళ్లి అయిన పిదప భర్త, అన్ని దశల్లోనూ ఇతరకుటుంబసభ్యులు...ఇలా తనచెట్టూ ఉన్నవారికి ఒకింత అన్యాయం& చేస్తూనే బయట నెగ్గుకొస్తొంది. దాన్నే చేలన్స్ చేసుకోగలిగితే అనంది. ఇంటగెలిచి రచ్చ గెలవమన్నట్లుగా తిస్తెన్మెంట్ లేని తన పాత్రకు (కూతురైనా, భార్యఅయినా, కోడలైనా) పూర్తిన్యాయంచేకూర్చిన రోజున మరింత ఆనందం.

"స్త్రీ" లలో మరోరకం ఉన్న డబ్బును ఎలా ఖర్చుచేయాలా అనే పనిలో నిమఘ్నమై, లేడీస్‌క్లబ్బులు, మహిళా మీటింగులు, అంటూ సమాజంలోకొచ్చి సమయం, డబ్బులు, తనవా అవసరాలను,అనంద్లాల పణంగా పెట్టి బైపాస్ చేసుకోవడం గర్వంగా భావిస్తూనారు. తప్పనిసరై ధనార్జనకు బయటకొచ్చి పనిచెయ్యడం ఎంత సబబోపైన పేర్కొన విషయం గర్హనీయంకాదు.

సముద్రానికి వెళ్ళినపుడు పెద్దకెరటాలు ఒచ్చినపుడు ఇసుకలో బాగా పాదాలు దూర్చి స్థెబిలిటీ కోసం ఎలా స్థాండవుతామో మరి పద్దతులను పాటించేవారిని వెనక్కులాగాలని చూసేవారి విషయంలోనూ అదే పాటిస్తే చాలు. కాబట్టి కొసమెరుపుగా "సమాజం-సంసారం-ఒకట్రి" కొద్ది మార్పులు జరిగితే అదే మూటిటికి ఏకైక రక్షణ కవచం.

రచన : ఉండవిల్లి సుజాతా మూర్తి,
విశాఖపట్నం.
ఫోను : 74166 055299

సంక్షేమం వర్సెస్ అభివృద్ధి...ఏపీ జనం ఓటు ఎటు...?

అమరావతి: నీకు రోడ్డు కావాలా లేక తినడానికి తిండి కావాలా అంటే ముందు తిండి పెట్టమనే ఎవరైనా అంటారు. అది సంక్షేమం. మరి ఆ తిన్న వారు నడిచి తిన్నగా కొండకు చేరుకోకుండా గతుకుల రోడ్డులో పడి ప్రాణం మీదకు తెచ్చుకున్నా అది బాగా కష్టమే కదా. అంటే అభివృద్ధి కూడా కావాలి. ప్రభుత్వం ఈ రెండూ సమంగా చూడాలి. అంటే పాలకులు అన్న వారు తమ ముందు ఉన్న ఛ్రాసులో ఏ వైపునకు మొగ్గినా రాష్ట్రం కానీ దేశం కానీ ఇబ్బందుల్లో పడుతుంది.అయితే పాలకులు ఎన్నికలు ఓట్లు అన్న బుర్రలతో ఆలోచన చేయడం మొదలెట్టాక అభివృద్ధికి అంతకంతకు నిధులు తగ్గిపోతున్నాయి. జనాలకు కూడా తమ చేతికి ఎంత వచ్చింది అన్నదే ముఖ్యమైపోతోంది. అలా చూసుకుంటే సామాజిక ప్రయోజనాలు అభివృద్ధి అన్నవి పక్కకు పోతున్నాయి. ఇది కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. ఇక ఏపీ ఏ విషయంలో కాకున్నా సంక్షేమం విషయంలో దేశానికి ఇపుడు ఒక మోడల్ గా కనిపిస్తోంది లేక అతి పెద్ద ప్రభ్గా మారుతోంది అంటే జనాలు చెప్పడం కష్టమే.ఏపీలో సంక్షేమం కోసం విచ్చలవిడిగా డబ్బులు తెచ్చి ఖర్చు పెడుతున్నారు. అప్పుల కుప్పగా రాష్ట్రం ఉన్నా బేఖాతరు చేస్తూ మరీ డబ్బులు సంక్షేమం పేరిట కుమ్మరిస్తున్నారు. దీని వల్ల రాజకీయంగా ప్రయోజనం. చేకూరుతుంది అని భావిస్తున్నారు. అదే ఒక అభివృద్ధి కార్యక్రమం చేస్తే అదవిలో అమ్మా అని అరచినట్టే. అందరూ ఉపయోగించుకునే అభివృద్ధికి కేరాఫ్ అంటూ పర్చిక్కులర్ గా ఓటర్లు ఉండరు. దాంతో జై సంక్షేమమని ఏపీ సర్కార్ అంటోంది.అయితే ఏపీ సర్కార్ చేస్తున్న పని మంచిదా కాదా అంటే రెండింటి మీద ఇపుడు జనాలలో హాట్ హాట్ డిస్కషన్ సాగుతోంది. సామాజిక చైతన్యం అంతా సోషల్ మీడియాలో కనిపిస్తున్న వేళ సంక్షేమాన్ని కోరుకున్న వారున్నారు. అలాగే వద్దు అభివృద్ధి చాలు అన్న వారు ఉన్నారు. లేదు రెండూ కావాలీ అన్న వారు కూడా ఉన్నారు. ఏపీ చూస్తే విభజన తరువాత అదాయం బాగా తగ్గిపోయింది. నిజానికి జీతాలు కూడా చెల్లించలేని స్థితిలోకి ప్రభుత్వం ఎన్నో సార్లు వెళ్ళిపోయింది.ఈ నేపథ్యంలో సంక్షేమం కొనసాగించాలన్నా అభివృద్ధి పనులు చేయాలన్నా కూడా దండిగా డబ్బులు కావాలి. అవి కూడా అప్పులు తెచ్చి పెట్టాలి. అభివృద్ధి మీద పెట్టిన డబ్బు ఈ రోజు కాకపోయినా రేపు అయినా తిరిగి ఏదో రూపంలో వస్తుంది. కానీ సంక్షేమం పేరిట పప్పు బెల్లాలుగా పంచిన సొమ్ములు తిరిగి రావు. కానీ రాజకీయ ఫలాలను అవి అందిస్తాయి. దాంతో ఎలికలు పార్టీ కట్ట మెదర్చ్ ని ఎంచుకుంటున్నారు.దీంతో సంక్షేమం వర్సెస్ అభివృద్ధి అన్నట్లుగా ఏపీ సమాజంలో భారీ చీలిక వచ్చినట్లుగా చెబుతున్నారు. మధ్యలో మధ్యతరగతి వర్గాలు రెండూ కావాలని అంటున్నారు. ఇక్కడ స్థూలంగా చెప్పుకోవాలీ అంటే పేదలు సంక్షేమం వైపున ఉన్నారు. పెద్దలు అంటే డబ్బున్న వారు అభివృద్ధి ఉండాల్సిందే అని వాదిస్తున్నారు. మధ్యతరగతి వర్గాలు మాకు పథకాలూ కావాలీ అభివృద్ధి జరగాలని నినదిస్తున్నారు.దీంతో 2024లో ఏపీలో జరిగే ఎన్నికలు చాలా కీలకంగా మారబోతున్నాయి. అదే విధంగా ఆసక్తికరమైన ఫలితాలను కూడా ఈ ఎన్నికలు ఇవ్వబోతున్నాయి అని అంటున్నారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దీని మీద కొద్ది రోజుల క్రితం మీడియాతో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు. జగన్ సంక్షేమం పేరిట ఒక రాజకీయ పందెం కడుతున్నారు. అది కనుక ఫలిస్తే దేశంలో అంతా ఇదే రూట్ పడతారు అని కూడా అన్నారు. మరి జగన్ రాజకీయ పందెం నెగ్గుతుందా. అభివృద్ధి గెలుస్తుందా లేక రెండూ కావాలని కోరే గొంతులు పెద్దగా వినిపిస్తాయా అంటే వేచి చూడాల్సిందే మరి.

పిఠాపురం పట్టణంలో ఏబిసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో స్థానిక రామా థియేటర్ సమీపంలో ఎల్‌బిసి ఆఫీసు దగ్గర బుధవారం సాయంత్రం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ,దవ వార్డ్ కౌన్సిలర్ బొజ్జరామయ్య,7వ వార్డ్ కౌన్సిలర్ బోను దేవా ,ప్రముఖుల చేతుల మీద ఏ బి సి హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది డాక్టర్ చిన్న బాబు ,డాక్టర్ సరీన్ ,డాక్టర్ పృథ్వీ మాట్లాడుతూ ఈ కాలంలో మెరుగైన వైద్యం కోసం పరిసర గ్రామ ప్రజలందరు కాకినాడ హాస్పిటల్ వైపు చూస్తున్న తరుణంలో పిఠాపురం పట్టణంలోని పరిసర ప్రాంత ప్రజలందరికీ అందుబాటులో సేవా దృక్పథంతో వైద్య సేవ అందించడం కొరకు ఏబీసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని అత్యవసర సేవలకు దూరంగా వెళ్లవలసిన అవసరం లేదని దాని ద్వారా అత్యవసర సమయంలో రోగుల ప్రాణాలను రక్షించే అవకాశం వుందని వారు తెలియజేశారు.

ప్రాంతీయ క్లస్టర్ గ్రూప్ వర్చువల్ సమావేశం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో విసి కాన్ఫరెన్స్ హాలు నందు జెఎన్‌టియుకె కాకినాడ, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ, డా.వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ, ఎన్‌ఐటి ఏపిలతో కూడిన గోదావరి విశ్వవిద్యాలయాల ప్రాంతీయ క్లస్టర్ గ్రూప్ సమావేశం వర్చువల్ విధానంలో జరిగింది. ఈ సమావేశానికి జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు అధ్యక్షత వహించగా గోదావరి విశ్వవిద్యాలయాల ప్రాంతీయ క్లస్టర్ గ్రూప్ జెఎన్‌టియుకె నోడల్ ఆఫీసర్ ప్రొ.ఎన్.మోహన్‌రావు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ఈ సమావేశంలో పరిశోధన, కన్సల్టెన్సీ, శిక్షణా కార్యక్రమాలు మరియు విస్తరణ కార్యకలాపాలలో సహకారంపై చర్చించారు. అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ప్రతీ విశ్వవిద్యాలయం తన ప్రతిపాదిత కార్యకలాపాలను యూనివర్శిటీ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా నవంబర్ నుండి డిసెంబర్ నెల వరకు వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అదేవిధంగా అక్టోబర్ 30వ తేదీలోపు పరిశోధన, విస్తరణ కార్యకలాపాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టేందుకు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఉపకులపతి తెలియజేశారు.

నవంబర్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నామని ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. నవంబర్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ, డిసెంబర్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు డా.వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ, నవంబర్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఎన్‌ఐటి ఏపిల ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు జరుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, నోడల్ ఆఫీసర్ ప్రొ.ఎన్. మోహన్‌రావు, కో-ఆర్డినేటర్ కమిటీ మెంబర్లు డా.జెవిఆర్. మూర్తి, డా.ఏ.గోపాలకృష్ణ, డా.జివిఎస్ఆర్. దీక్షితులు, డా.బిటి.కృష్ణ, నన్నయ్య యూనివర్శిటీ నుండి ఉపకులపతి ప్రొ.ఎం.జగన్నాథరావు, కో-ఆర్డినేటర్ డా.రమణేశ్వరి, డా.వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ నుండి పిజి స్టడీస్ డీన్ డా.సూర్యకుమారి మరియు కమిటీ మెంబర్లు, ఎన్‌ఐటి ఏపి నుండి ఆర్&డి డీన్ డా.జిఆర్‌కె.శాస్త్రి మరియు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

తలకు రోకలి చుట్టే రీసర్వేకు నగరప్రజలు సహకరించరు!

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నగరంలో భూముల రీసర్వే పేరిట కార్పోరేషన్ చేపట్టిన నిర్వహణ తలకు రోకలి చుట్టే విధంగా వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. బ్రిటిష్ హయాం లో జరిగిందని మరల రీసర్వే చేస్తున్నామని చెబుతున్న తీరు చొద్యంగా వుందన్నారు.

కష్టపడి సంపాదించు కున్న సొమ్ముతో అస్తులు సమకూర్చు కున్న తర తరాల వారి ఇండ్లకు వెళ్లి దస్తావేజులు సర్వే నెంబర్లు పరిశీలించి వారికి జగనన్న సంపూర్ణ భూహక్కు డాక్యుమెంట్ ఇస్తామనడం హాస్యాస్పద దంగా వుందన్నారు. అమ్మకాలు తనఖాలు వివాదాలు వున్నవారు రిజిస్ట్రార్ కార్యాలయా నికి వెళ్లాల్సివుంటుంద ని.. అలా కాకుండా ప్రతిఒక్కరికీ పెత్తందారీ వ్యవహారాలా ప్రతిఇంటి దస్తావేజులు చూపించా ల్సిన అవసరం ఏమిట ని ప్రశ్నించారు. అయిదేళ్లకోసారి మారిపోయే ప్రభుత్వం జగనన్న పేరిట హక్కు గా ఇస్తామనడం విచిత్రమన్నారు.

ఊరికే దానం చేసినట్లు గా అయాచితంగా ఇస్తున్నట్లుగా రీసర్వే పేరిట ప్రతి ఇంటికి బిల్లు కలెక్టర్ వి ఆర్వో సచివాలయం లోని అడ్మిన్ ప్లానింగ్ ఎమినిటీ సెక్రటరీలు వాలంటీర్ వచ్చి ఇంటి కొలతలు తీస్తాం!! మీ దస్తావేజులు జిరాక్స్ ఇవ్వండి!! రిజిస్ట్రార్ సర్వే నెం బర్లు ఇవ్వండి!! అంటూ హడావిడీగా వైఖరి వలన అనేక దుష్పరిణామాలు ఏర్పడతాయన్నారు.

పంట పొలాల్లో రీసర్వే సాగినట్టుగా నగర పట్టణాల్లో ఈ విధానం వలన దుర్మార్గాలు తలెత్తే ప్రమాదం వుందన్నారు. ఏ ఒక్కరూ తమ ఇంటి డాక్యుమెంట్లు సర్వే నెంబర్లను చూపించడానికి ఇష్ట పడరన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా చేయాల్సిన పనులను సంత మార్కెట్ లాగా తయారుచేసి జగనన్న శాశ్వతభూమి హక్కు డాక్యుమెంట్ ఇస్తామన డం వలన అనేక అక్రమాలు ఏర్పడతాయన్నారు. ఇప్పటికే భూమాఫియా వ్యవస్థ పేట్రిగిన తీరుగా వుందన్నారు. వెనకా ముందు లేని వారి ఆస్తులు ఏ విధంగా దొచుకుందామని ఎత్తుగడగా ఎదురు చూస్తున్న రాజకీయ ముఠాల చేతికి తాళాలు ఇస్తున్నట్లుందన్నారు. నగరప్రజలు ఇందుకు ఏంత మాత్రం సహకరిం చరని దూసర్లపూడి రమణరాజు పేర్కొ న్నారు. అవసరం ఏర్పడితే పబ్లిక్ పిల్ గా అభిలషక్రం ఏర్పాటు చేసి హైకోర్టు ను ఆశ్రయిస్తామన్నారు.

విజయవంతంగా కు.నీ శస్త్రి చికిత్సలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): మండలంలో మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లీలా ప్రసాద్ 17 మందికి వెసక్టమి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకేలో రహదారుల పరిశీలన



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ కాకినాడ (జెఎన్‌టియుకె) ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు యూనివర్శిటీ చీఫ్ ఇంజనీరింగ్ విభాగంలో రహదారులు మరియు డ్రైనేజిల నిర్మాణాలకు సంబంధించిన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు యూనివర్శిటీ చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, బిల్డింగ్ కమిటీ మెంబర్ ఎల్.సుబ్రహ్మణ్యం, కన్సల్టెన్సీ ఆర్కిటెక్ట్ ఇంజనీర్ బాదం సుందరరావులతో ఈ నిర్మాణాలకు సంబంధించి ఆధునిక సాంకేతికత గురించి చర్చించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న రహదారులు మరియు డ్రైనేజిల పరిస్థితి, నిర్మాణాలకు సంబంధించిన డిజైన్‌లను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా యూనివర్శిటీ ప్రాంగణంలో అవసరమైన చోట్ల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రహదారుల విస్తరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజ్ వ్యవస్థకు ఇబ్బంది లేకుండా సీవేజ్ (మురుగునీటి) ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పక్కాగా డిజైన్ చేయాలని సూచించారు.

ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు వెంట రెక్టార్ ప్రొ.కెవి.రమణ, చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, బిల్డింగ్ కమిటీ మెంబర్ శ్రీ ఎల్.సుబ్రహ్మణ్యం, కన్సల్టెన్సీ ఆర్కిటెక్ట్ ఇంజనీర్ శ్రీ బాదం సుందరరావు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కరోనాలో సైతం ప్రజలకు సంక్షేమం ఆగలేదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కరోనాతో ప్రపంచమంతా స్తంభించి పోయిన, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఆగలేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైయస్సార్ చేయూత మూడో విడత వారోత్సవాల్లో భాగంగా, స్థానిక రావు గోపాలరావు కళాక్షేత్రంలో చేయూత లబ్ధిదారులకు 11.33 కోట్ల రూపాయల లబ్ధిని గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత పథకం చారిత్రాత్మకమైనదని అభివర్ణించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో కోటపాడు బహిరంగ సభలో చేయూత పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆయన గత మూడు సంవత్సరాలుగా లబ్ధిదారులకు ఈ పథకాన్ని అందచేస్తున్నారని తెలియజేశారు. అర్హులైన లబ్ధిదారుల అందరికీ సంవత్సరానికి 18,700 రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ అవుతోందని ఆయన చెప్పారు. గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని, ఆయా పార్టీల వెంబాలు మోయాల్సి వచ్చేదని చివరకు జన్మభూమి కమిటీల నాయకులను ప్రసన్నం చేసుకొని పథకాలు పొందాల్సి వచ్చేదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక, అడగకుండానే అర్హులైన వారందరికీ పథకాలు అమలు చేస్తున్నారని అమర్నాథ్ తెలియజేశారు. ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళల రుణాలు తిరిగి చెల్లిస్తామని అమర్నాథ్ చెప్పారు. నాడు-నేడు పథకం కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని అమర్నాథ్ చెప్పారు. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు...

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైయస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అనకాపల్లి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని,గుడివాడ గురునారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తున్నారని కుమార్ మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాలుగా అమర్నాథ్ సహకారంతో ఈ నియోజకవర్గంలో అనేకమంది సంక్షేమ పథకాలను అందుకుంటున్నారని అందుకే ఆయన నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. మరో 30 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, అమర్నాథ్ కూడా అనకాపల్లి లోనే ఉంటారని, ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని దిలీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో పేదలకు పెద్దసంఖ్యలో ఇళ్లను కేటాయించడంలో మంత్రి అమర్నాథ్ విశేష కృషి చేశారని,అలాగే ప్రభుత్వ పథకాలు ఆయన రాజకీయ లకతితంగా అందరకు అందజేస్తారని అన్నారు.కార్పొరేటర్ పీలా సౌజన్య ,, కార్పొరేటర్ మందపాటి సునీత, కార్పొరేటర్ స్థాండింగ్ కమిటీ సభ్యురాలు జాజుల ప్రసన్న లక్ష్మిలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్న నాడే కుటుంబాలు బాగుపడతాయన్నారు. జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి మహిళ సహకరించాలని కోరారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పలకా యశోదా-రవి,కార్పొరేటర్ కొణతాల నీలిమ-భాస్కర్, డాక్టర్ విష్ణు మూర్తి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి,63వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, ఏ.ఈ సుమిత్ర, పీలా రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు, కసింకోట జడ్పిటిసి దంతులూరి త్రిధర రాజు, గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపీ అయిత రాము, సూరిశెట్టి రమణ అప్పారావు, ఆళ్ల నాగేశ్వరరావు,మలసాల కిషోర్, ఎల్లపు రమేష్, కొండూరు రవి, కేఎం నాయుడు, ఉగ్గిన అప్పారావు, గైపురి రాజా, కారుకొండ కన్నారావు, సంతోష్, దొంక సత్య గణేష్ ఉమా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు- భూ రక్ష సర్వే వేగవంతం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమమైన జగనన్న భూహక్కు- భూరక్ష కార్యక్రమంలో చేపట్టిన సర్వే పనులు మరింత వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆమె రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వే పనులు పక్కాగా జరగాలన్నారు. ఏమైనా సమస్యలు ఎదురైతే పై అధికారులకు తెలియజేయాలన్నారు. రికార్డుల ననుసరించి రైతులకు స్పష్టమైన సరిహద్దులను గుర్తించాలన్నారు. సర్వేలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వే మూలంగా కలిగే లాభాలను గురించి రైతులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారులు చిన్ని క్రిష్ణ, భవాని శంకర్, జిల్లా సర్వే అధికారి, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దార్లు, సర్వేయర్లు, ప్రతి మండలం నుండి ఒక సర్వేయర్, వీఆర్వో. తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

జి.వి.రమణ ప్రకటన నం. CPMGSUWATENGG 2022004, తేది. 19.09.2022

పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ పరిధి గోల్డెన్ క్వాడ్రిలేటరల్ / రయగడ్-పూరీ రూట్లు (483 కి.మీ) పైన ఆధునిక రైలు కంట్రోలింగ్ సిస్టమ్‌కు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్/ ఇంటరు ఫేసెస్ మరియు ట్రాక్ సర్క్యుటేషన్ సిస్టం (ఆర్టీఐఎల్ టైప్ సెగ్మెంట్స్) తోటి సింక్రనైజ్డ్ కంట్రోల్డ్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్‌కుకల రోలింగ్-పలాన స్ట్రేషనుల మధ్యన & వివిధాల ఆర్టీ గుమటీలు నిర్మించుట (అంబ్రెల్లా కిక్స్ 2020-21)

మొత్తము పని విలువ: ₹ 12.64 లక్షలు, బయానా: ₹ 4,56,300/-, పని పూర్తి చేయు కాలం: 09 (నెలలు) మరియు పనిదినాలు మరియు పనిముగింపు తేదీ: 12.10.2022లోపు 1500 గంటలకు

ఇందులకు సంబంధించిన మార్గదర్శకాలతో ఆర్టీఐ ఇ-టెండర్లకు సంబంధించి పాక్షిక / కొటేషన్ / టెక్నికల్ బిడ్స్ తేదా ప్రమాణంగా తమ సంస్థ లేదా సిఇఓ పేర్లన్నీ, పైన, తరువాతలో అందుబాటు పరుచుకున్నవి జనరేటయిన యూజర్ ఐడి అండ్ పాస్‌వర్డ్ ఆధరపడి చేపడుతూ కాంట్రాక్ట్ పనులను పరిగణించడంలేదు మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది.

మరిన్ని వివరములకు టెండరుకు సంబంధించిన టెండరుకు సంబంధించిన ఏవైనా మార్పులు/సవరణలు కోసం టెండరు మరియు మరియు తేదీ 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరుకు మరికొంత చూచుకుని/సరిచేసుకుని సంబంధిత అధికారి టెండరు దాఖలు/అర్హత ఇ-III పిడబ్ల్యుసీ/సీడబ్ల్యుసీ ఆధ్వర్యంలో జరిగే మీటింగ్ మరియు IREPS పోర్టల్ నందు అప్డేట్ చేయడం మరియు ఇతరత్రా ఇ-టెండరు/అర్హత మార్పుకు ఇ-టెండరింగ్ నందు పాల్గొనేటట్లుగా.

టెండరుదారులు యొక్క అర్హత సూచనలను టెండరుదారులు జాగ్రత్తగా చదవడం మరియు అర్హత మరియు అప్పుడప్పుడు మార్పులు చేయడం.

మరిన్ వివరాలకు టెండరుదారులు ఇ-టెండరు పత్రాలు చదవగలరు మరియు అర్థం చేసుకుని పాల్గొనగలరు.

మరిన్ సమాచారానికి టెండర్ నెం. 2001/CE-I/CT/3, తేదీ. 12.04.2001, టెండర్ నెం. 2018/CE-I/CT/AP/2 తేదీ. 17.04.2018 జతలో కలుపబడినవి.

టెండరు ప్రచురణ తేదీ: 30.09.2022

డివిజనల్ చీఫ్ ఇంజనీరు (G&U) వాల్తేరు

PR-115/CF/22-23

కలెక్టర్, ఎస్పీలతో సీఎం సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరైన పనులు, వ్యవసాయానికి సంబంధించి ఈ-క్రాప్, ఎంజిఎస్ఆర్ ఈజిఎస్ పనులలో భాగంగా లేబర్ బడ్జెట్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డా.వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లు, ఎఎంసియులు మరియు బిఎంసియులు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలు, నాడు - నేడు పనులు, వైఎస్సార్ అర్బన్ క్లినిక్ లు, హౌసింగ్ - ఇళ్ల పట్టాలు, జగనన్న హౌసింగ్ ప్రోగ్రాం, 90 రోజుల్లో ఇంటి పట్టాల పంపిణీ, ఏపి టిడ్కో ఇళ్లు, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం, స్పందన గ్రీవెన్స్, నేషనల్ హైవేస్ కు సంబంధించిన భూసేకరణ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డిప్యూటీ కలెక్టర్లు,పీడీ డీఆర్డిఎ , పిడి హౌసింగ్,పిడి సర్వే వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాయి సిరికి నేషనల్ జ్యూయలరీ అవార్డు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రతిష్టాత్మకంగా అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన కాకినాడ ఆదిత్య విద్యా సంస్థ మరొక కీర్తిని పూర్వ విద్యార్థి ని హారిక సాయి సిరి "నేషనల్ జ్యూయలరీ " అవార్డును కైవసం చేసుకుని చేకూర్చి పెట్టింది. దేశం మొత్తం మీద 750 మంది ఎంపికకాగా, వీరిలో ప్రథమ స్థానంలో నిలిచి కుమారి హారిక నేషనల్ జ్యూయలరీ అవార్డును సాధించింది. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి కుమారి హారికకు ఇంకా ప్రతిష్టాత్మకమైన అవార్డులు సాధించాలని కోరుతూ అభినందనలు తెలియచేశారు.

నడకతో గుండెకు మంచి రక్షణ!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నడకతో గుండెకు మంచి రక్షణ లభిస్తుందని అపోలో ఆసుపత్రి సీఈఓ డాక్టర్ జే.రామచంద్ర పేర్కొన్నారు. గురువారం జరిగిన వరల్డ్ హార్ట్ డే సందర్భంగా తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో నగరంలోని బీచ్ రోడ్డులో నిర్వహించిన వాక్ ఏ థాన్ నడక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గుండె వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గుండె వ్యాధులు ప్రబలడానికి అధునిక జీవన శైలే కారణమన్నారు. శారిరక శ్రమ లేకపోవడం, తీవ్రమైన పని ఒత్తిడి, అధికంగా సొడియం వినియోగం, మధుమేహం, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులు గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నా యన్నారు. ప్రతి రోజూ 30 నిముషాల పాటు నడిస్తే ఈ సమస్యలను సులువుగా అధిగమించ వచ్చన్నారు. గుండె జబ్బులను ముందుగా గుర్తించేందుకు పిలుగా 30 సంవత్సరాల వయస్సు దాటిన వారు కొన్ని ముఖ్య మైన వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అనిందిత్ రెడ్డి, రీజనల్ సిఇఒ వై. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రాబోవు మూడు రోజుల్లో వాతావరణ విశేషాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పశ్చిమ మధ్య బంగాళాఖాతం మరియు ఆంధ్ర ప్రదేశ్ తీర ప్రాంతము మీద ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం సందాలకులు ప్రకటనలో తెలిపారు.

బుధవారంతూర్పు మధ్య బంగాళాఖాతం మీదుగా ఉత్తర అండమాన్ సముద్రం నుండి ఆంధ్ర ప్రదేశ్ తీరం వరకు ఉన్న తూర్పు పడమర ద్రోణి ఇప్పుడు తూర్పు మధ్య బంగాళాఖాత నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు పశ్చిమ మధ్య బంగాళాఖాతం మరియు రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉంది .

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో గురువారం, శుక్రవారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

శనివారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ గురువారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ నుండిఅతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

శుక్రవారం శనివారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

రాయలసీమ :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

శుక్రవారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

శనివారం తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంత్రి గుడివాడ అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీఅని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.మంత్రి అమర్నాథ్ కు టీడీపీ పార్టీ పై విమర్శలు చేయడం తప్ప అభివృద్ధి చేయడం చేతకాదని అన్నారు.ఈ రోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంకు వైకాపా ప్రభుత్వం కుట్రపూరితంగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మార్చడానికి నిరసనగాకశింకోట మండలంలోని కశింకోట మేజర్ పంచాయతీలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు-బసవతారకం విగ్రహం వద్ద జరిగిన రెండోవ రిలే నిరాహార దీక్షలు, నియోజకవర్గ ఇంచార్జీపీలా గోవింద సత్యనారాయణపాల్గొన్నారు. ఒక్క మెడికల్ కాలేజ కూడా నిర్మించలేని వైసీపి ప్రభుత్వానికి ఎన్టీఆర్ గారి పేరు మార్చే నైతిక హక్కు లేదని అన్నారు. అంతకుముందు స్వర్గీయ ఎన్టీఆర్ -బసవతారకం విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ రిలే నిరాహార దీక్షలు మూడు రోజుల పాటు నియోజకవర్గంలో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుఉగ్గిన రమణ మూర్తి, కాయల మురళి, ప్రధాన కార్యదర్శి పెంటకోట రాము,సిద్దిరెడ్డి శ్రీనివాసరావు,వేగి వెంకటరావు,తాకాసి కృష్ణా,ఎంపీటీసీ బుద్దిరెడ్డి అప్పుడు,మాజీ సర్పంచ్ ఎమ్మి కోటేశ్వరరావు,కలగా సోమేశ్వర రావు, మజ్జి నిరంజన్ కుమార్, మజ్జి నానిబాబు,బుద్దిరెడ్డి గంగయ్య, సబ్బవరపు గణేష్,ఎంపీటీసీ తోటాడా విజయ్,జెర్రిపోతుల నూకి నాయుడు, కాంజీగేల సతీష్,పెంటకోట సత్యనారాయణ, సీరంసెట్టి వెంకట లక్ష్మి,పచ్చికూరా రాము,మళ్ళ లోవకృష్ణా,మనసాల నానాజి, యలమంచిలి వెంకటరావు, యలమంచిలి గణేష్,గుడెవు చలపతి, చిదిరెడ్డి శ్రీనివాసరావు,వేగి సాయి, ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమాన సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

హృద్రోగ శస్త్ర చికిత్సలలో ట్రస్ట్ హాస్పిటల్ అద్భుత సేవలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): వరల్డ్ హార్ట్ సందర్భంగా సర్వవర ట్రస్ట్ హాస్పటల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు . తొలుత ప్రపంచ హృద్రోగ దినోత్సవ సందర్భంగా గ్లెన్మార్క్ అంతర్జాతీయ ఔషధ సంస్థతో కలిసి నిర్వహించిన ప్రత్యేక ర్యాలీని ట్రస్ట్ హాస్పటల్ డైరక్టర్ డా . రామకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు .

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న ఇంటర్వెంషన్ కార్డియాలజిస్ట్ డా . నిషాంత్ మాట్లాడుతూ ట్రస్ట్ హాస్పటల్లో అవయవమార్పిడికి అధికారికంగా అనుమతులు లభించాయని దాని ద్వారా ప్రస్తుతం కిడ్నీ , లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహిస్తున్నామని త్వరలో గుండె మార్పిడి ఆపరేషన్లు కూడా నిర్వహించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నట్లు చెప్పారు . అవయవ మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడంతో వైద్యులలో మనో ధైర్యం నిర్పదించిందని అదే స్ఫూర్తితో గుండె మార్పిడి ఆపరేషన్లు కూడా విజయవంతంగా నిర్వహించి దత్రామని దీనికి ట్రస్ట్ హాస్పటల్ యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందించడంవల్లే సాధ్యపడిందన్నారు .

ట్రస్ట్ హాస్పటల్ మేనేజింగ్ డైరక్టర్ డా . కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలకు నమ్మకమైన నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యంగా నర్దేశించుకున్నామని సంస్థ పేరులోనే నమ్మకం అనే పదాన్ని ప్రతిబింబించే విధంగా ఏర్పాటుచేసామని గుర్తుచేసారు . అన్నిరకాల వైద్యపరీక్షలకు ఎల్లప్పుడు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు .

ట్రస్ట్ హాస్పటల్ డైరక్టర్ డా . రామకృష్ణ మాట్లాడుతూ గత పుష్కర కాలంగా ట్రస్ట్ హాస్పటల్లో ఉత్తమమైన వైద్య సేవలు అందించడమేకాక ఇప్పటివరకు సుమారు 15 వేల స్టంట్ మార్పిడి , ఫేస్ మేకర్స్ , బైపాస్ ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు . పేద మధ్యతరగతులవారికి అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సర్వరీయ డా . వై.ఎస్ . రాజశేఖర రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా సాధ్యపడిందని గుర్తుచేసారు . గుండె సంభంద ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడంలో ట్రస్ట్ హాస్పటల్ ప్రత్యేక గుర్తింపు పొందిందని అందుకు నిష్ణాతులైన వైద్యుల సహకారమే కారణమన్నారు .

డా . పవన్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం హర్ట్అటాక్స్ సమస్య ఎక్కువగా నమోదు కావడం దానిపై ప్రభుత్వం మరియు వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టారని అందువల్లే మరణాల సంఖ్యను తగ్గించేందుకు వీలుపడిందన్నారు . 40 సం ? దాటిన ప్రతీఒక్కరు క్రమంతప్పకుండా హృద్రోగ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు . పొగతాగడం ద్వారాకూడా గుండె సంబంధవ్యాధులు సంభవించేందుకు ఎక్కువ అవకాసం ఉందని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాల్సిందిగా సూచించారు . క్రమం తప్పకుండా నడవడంవల్ల కూడా ఈ వ్యాధిబారి నుండి రక్షించుకోవచ్చిన వ్యాయామం మరియు ఆహార నియమాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు . పర్యావరణ పరిరక్షణ కూడా మానవ ఆరోగ్యానికి దోహద పడుతుందని చెప్పారు .

కార్యక్రమంలో సీనియర్ కార్డియా థెరపిక్ సర్జరీ వైద్యులు డా . ఉప్పులూరి రామకృష్ణ . ఇంటర్వెంషన్స్ కార్డియాలజిస్ట్ డా . పవన్ , ఎలక్ట్రో ఫిజియాలజి కార్డియాలజిస్ట్ డా . ఎమ్ . చంద్రమౌళి , కెథలాబ్ సీనియర్ టెక్నీషియన్ శ్రీనివాస్ , అంతర్జాతీయ ఔషధ సంస్థ గ్లన్ మార్క్ ఫీల్డ్ సేల్స్ ఆఫీసర్ నాగతిరుమల రావు , అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ తోనే గిరిజన ప్రాంతానికి టూరిజం అభివృద్ధి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు అసెంబ్లీలో నిర్వహిస్తున్న బీజేపీ ప్రజా పోరు యాత్ర లో భాగంగా లంబసింగి నాయుడు రిసార్ట్ లో గురువారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో మాజి ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కొత్తపల్లి గీత మాట్లాడుతూ రాష్ట్రం లో పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం మాసీయా ప్రభుత్వం అన్నారు, గిరిజన ప్రజలకు అందాల్సిన నిధులు సైతం రాష్ట్ర ప్రభుత్వం వేరే పథకాలకు వాడుకుంటుందని ఆమె అన్నారు, గతం లో రాష్ట్రాన్ని పాలించిన టీడీపీ, ప్రస్తుత వైసీపీ స్టిక్కర్ ల ప్రభుత్వం అని విమర్శించారు,కేంద్రం ఇచ్చిన పథకాలను సైతం తన సొంతానికి వాడుకుంటుంది అని ఏద్దేవా చేశారు, ఎస్ సీ, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులను కూడ గిరిజన ప్రజలకు అందకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది అని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన పార్టీ లు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందని, రాష్ట్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు,అల్లూరి సీతా రామరాజు జిల్లా సు కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక జిల్లా గా నమోదు చేసుకుంటుని అందులో భాగంగా నే పాడేరు లో ప్రభుత్వ మెడికల్ కళాశాల, 11 ఏకలవ్య విద్యాలయాలు,250 ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దటం కోసం ప్రతి గ్రామానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, మారు మూల గిరిజన గ్రామాలకు సెల్ టవర్ లు, రహదారి సౌకర్యం, మంచి నీటి సౌకర్యం కొన్ని కోట్ల రూపాయల కేంద్రం ప్రభుత్వం నిధులతో ఇస్తుంది అని ఆమె తెలిపారు, కాబట్టి వచ్చే ఎన్నికల్లో బీజేపీ కి మద్దతు ఇచ్చి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు, గతం లో పాలించిన టీడీపీ, వైసీపీ లు రెండు కుటుంబ అవసీతి పార్టీలు అని ఆమె అన్నారు , టీడీపీ వైసీపీ అసమర్థ పాలన పార్టీలు కావున వాటికి బుద్ధి చెప్పాలని గిరిజన ప్రజల అభివృద్ధికి బీజేపీ కృషి చేస్తాందని ప్రజలు బీజేపీకి సపార్ట్ చెయ్యాలని ఆమె పిలుపు నిచ్చారు, వైసీపీ పార్టీ పోయి బీజేపీ పార్టీ రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఆమె, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర , కేంద్ర కాపీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు, జైత్రి ప్రభాకర్,పాడేరు అసెంబ్లీ ఇంచార్జి కూడ కృష్ణ రావు,అరకు అసెంబ్లీ ఇంచార్జి సల్లా రామకృష్ణ, బీజేపీ గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జి రాజారావు, బీజేపీ ఎస్సి మోర్చా పెనుమాక రవికుమార్,జిల్లా గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కదుళ్ల శ్రీనివాసరావు, బాలయ్య పడాల్, ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు కాకరాపల్లి సుబ్రహ్మణ్యం, కొయ్యూరు మండలం అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు, ,తదితరులు పాల్గొన్నారు.

రహదారి మార్గంలో ప్రతిరోజు ప్రమాదాలే?



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రతీ రోజూ ప్రమాదాలు జరిగినప్పటికీ నివారించడంలో అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టింది పరిస్థితి ప్రమాదాలకు కారణాలు అనుమతికి మించి అధిక లోడు లు మరియు భారీ వాహనాలు పార్వతీపురం నుండి కుమ్మరి వరకు మూడు రాష్ట్రాలకు వెళ్లే అంత రాష్ట్ర రహదారి మార్గంఇది పరిస్థితి ఈ మార్గంలో ఏ రోజు కూడా ప్రమాదం జరగని పరిస్థితి లేదని చెప్పవచ్చు పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దేవుళోనబంగారం పేట గ్రామ సమీపంలో గురువారం ఉదయం పెద్ద లారీ విశాఖపట్నం నుండి అటు ఒరిస్సా కెళ్తున్న సందర్భంలో అంతరాష్ట్ర రహదారిపై పూర్తిగా అడ్డుగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటు ఆంధ్ర పార్వతీపురంలో అటు ఒడిశా సరిహద్దు కూనేరు వరకు గల మూడు రాష్ట్రాలకు వెళ్లే అంతరాష్ట్ర రహదారి మార్గంలో ప్రతిరోజూ కూడా భారీ వాహనాలు వెళ్లే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో భారీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కావున ఇలాంటి సందర్భంలో ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి భారీ వాహనాలకుఅడ్డుకట్ట వేయాలని ఆలాగే అధిక లోడు లకు అడ్డుకట్టవేసి అటు వాహనదారులు ఇటు ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సీపీఎం పార్టీ అధ్వర్యంలో కోరుతున్నాము.

బీజేపీ చిత్తశుద్ధిని గుర్తించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2014 నుంచి 2019 వరకు నేను బిజెపి శాసన సభ పక్ష నాయకుడిగా , విశాఖ ఎంపీ గా కంభంపాటి హరిబాబు ఉన్న సమయంలో ఎన్నికల ముందు విశాఖ కు రైల్వే జోన్ తెస్తామని బిజెపి హామీని ఇచ్చింది.

సాంకేతిక సొలభ్యంలో అవాంతరాలు ఉన్నపటికీ కూడా మా కేంద్ర మంత్రులు, ఆంధ్ర రాష్ట్ర పార్టీ నాయకులు రాజకీయ నిర్ణయం తీసుకుని మా ప్రయత్నం తో కేంద్ర రైల్వే శాఖామంత్రి పీయూష్ గోయల్ గారికి ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ శాసన సభ పక్ష నేతగా ది 21 ఫిబ్రవరి 2019 నాడు నేను ఇచ్చిన వినతి పత్రాన్ని ను పరిగణనలోకి తీసుకున్నారు. కేంద్ర మంత్రి వర్గం లో, మన రాష్ట్రంపై అభిమానం ఉన్న అప్పటి కేంద్ర మంత్రి గౌరవ ముప్పు వరపు వెంకయ్య నాయుడు సహకారంతో ది1 జులై 2019 న స్వయంగా కేంద్ర రైల్వే మంత్రి పీయూష్ గోయల్ విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్టు , నాకు స్వయంగా లేఖ రాశారు.

గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో రైల్వే జోన్ పై వస్తున్న అవాస్తవ ప్రచారాలు తప్పు అని చెప్పడానికి అప్పటి రైల్వే మంత్రి రాసిన ఈ లేఖ సరైన సమాధానమని భావిస్తున్నా . అందుకే ఆనాటి కేంద్ర రైల్వే శాఖ మంత్రి రాసిన లేఖ నెంబర్ 2017/ER/1(1)24DATE 01JULY 2019 లేఖను ఈ సమయంలో బహిర్గతం చేస్తున్నాను.

విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని ,బిజెపి చిత్త శుద్ధి ని గుర్తిస్తారని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. బిజెపి ఎప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి పూర్తి న్యాయం చేస్తుందని మనవి చేస్తున్నాను.

సమస్యలు పరిష్కరించకుంటే సీఎం కార్యాలయం ముట్టడిస్తాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తలకు 9 నెలలు బకాయిపడ్డ జీతాలుచెల్లించి ఉపాధి కల్పిస్తామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ అమలు చేయకంటే ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ ప్రభుత్వాన్ని స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి విశాఖ, అనకాపల్లి అల్లూరి జిల్లా సమావేశంలో ముఖ్యఅతిథిగా లక్ష్మణ పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హాంతరంగా 600 మెమో సు విడుదల చేసి సాక్షర భారత్ ఉద్యోగులు తొలగించడం జరిగింది. అందోళనకు దిగిన ఉద్యోగులుకు మద్దతిచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేను విన్నాను నేనుఉన్నాను నేను అధికారంలోకి వచ్చిన వెంటనే సాక్షర భారత్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకొని బకాయి పడ్డ 9నెలలు జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికి మూడున్నర సంవత్సరాలు కావస్తున్న నేటికిహామీ అమలు చేయడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని లక్ష్మణ విమర్శించారు. అలాగే అక్టోబర్ మూడో తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో గ్రామ సమ్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు

సంఘం జిల్లాఅధ్యక్షులు సకల నాగేశ్వరరావు కార్యదర్శి రామలింగం మాట్లాడుతూ మా సమస్యల పరిష్కరించుకుంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి గత ప్రభుత్వ గతే పడుతుందని హెచ్చరించారు త్వరలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు వంటి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు ఉపాధ్యక్షులు జంపా.ఈశ్వరరావు, ఆరాధి.ప్రసాద్, కె.చందరావు (చోడవరం) కొండమ్మ (అనందపురం) కె.శ్రీనుబాబు (పాడేరు,) జి.వనజ (మాకంపేట) సత్యనారాయమ్మ (మాకవరంపాలెం మండలం) దేముడుబాబు (పీడికాడ) ఆర్.వెంకటరమణ, (నాతవరం) తోపాటు వివిధ మండలాలు సమన్వయ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య దీప యజ్ఞానికి సేవ చేయాలనుకుంటున్నారా ?

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ఆసక్తి గలవారు మమ్మల్ని సంప్రదించినట్లయితే, మేము ఒక నెయ్యి వత్తుల పేకెట్ మీకు అందజేస్తాము. మీరు ఒక్కొక్క వత్తిని తీసుకొని ఓం శ్రీం రాం రామాయనమః అని మనస్సునందు స్మరిస్తూ నెయ్యితో ముంచుకూ నెయ్యి వత్తులను నేయిలో తడిపి జాగ్రత్తగా మేము అందజేసే స్టిక్ కవరులో భద్రపరచి కాగితములపై మీవివరాలు వ్రాసి మాకు అందచేయగలరు. వీలైనంత వరకు మాకు అక్టోబర్ మొదట వారములో అందచేయవలెను. మీపేరున వాటిని అయోధ్య సరయూ నదీతీరంలో రామ్ కి పౌడి ప్రదేశంలో వెలిగించగలవారము.

వత్తుల కొరకు సంప్రదించవలసిన చిరునామా:
సుదర్శనం విజయకుమార్, ఆచార్య రామతీర్థం, విజయనగరం జిల్లా
ఫోన్ నెంబరు: 9494421201, 9492489693.

గుండె జబ్బులకు అపోలోలో అరుదైన శస్త్ర చికిత్సలు



అరిలోవ, (విశాఖ సమాచారమ్): వ్యాయామం, మంచి ఆహారం,మానసిక ప్రశాంతత అలవరుచుకొంటె హృద్రోగాలను నిరోదించవచ్చని హృద్రోగ నిపుణుడు డాక్టర్. బారువా అన్నారు.

అరిలోవ అపోలో ఆసుపత్రి లో ప్రపంచ హృద్రోగదినాన్ని పురస్కరించుకొని గురువారం ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో డాక్టర్. బారువా పలు సూచనలు చేశారు. గుండె పోటు వచ్చిన వారు ఆలస్యం చేయకుండా వైద్యసహాయం పొందితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చన్నారు. డాక్టర్ సందకిషోర్ పాణిగ్రహి మాట్లాడుతూ యాంజియోప్లాస్టీలు , వాల్వులోప్లాస్టీలు , కార్డియాక్ సర్జరీలు , రోటా అబ్లేషన్స్ , ఐవిఎఎస్ వంటి సంక్లిష్టమైన కార్డియాక్ చికిత్సలు ఎంతో విజయవంతంగా అపోలో నిర్వహిస్తుందన్నారు. అపోలో సిఒఒ రామచంద్ర మాట్లాడుతూ హృద్రోగులకు అత్యంత సమర్థవంతమైన చికిత్స అందించడానికి నిష్ణాతులైన డాక్టర్ .దిబ్బా కుమార్ బారువా ,సందకిషోర్ వంటి 20 మంది వైద్యబృందం అపోలో లో అందుబాటులో వున్నారన్నారు.తమ ఆస్పత్రి లో ఇప్పటివరకు 200 మిలియన్ లు ప్రజలు గుండె,కిడ్నీ అవయవాల సంరక్షణ విషయమై ,స్పృహనలు ,వైద్య సహాయం పొందరన్నారు. డాక్టర్ షషాంక,డాక్టర్ చక్రవర్ ,డాక్టర్ సురేష్ ,రవి ఇతర వైద్యబృందం పాల్గొన్నారు. అదే విధంగా హార్ట్ వరల్డ్ డే సందర్భంగా విశాఖ అర్కే బీచ్ రోడ్డులో గురువారం ఉదయం వాక్ దాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

APMF
ANDHRA PRADESH MEDIA FEDERATION
(Affiliated to I.J.U)
ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మహాసభ
ఆహ్వానం
తేదీ : 09-10-2022 ఆదివారం ఉదయం 10 గంటలకు
వేదిక : చెరుకూరి కళ్యాణ మండపము
జె.ఎన్. రోడ్, రాజమహేంద్రవరం.

సంభావ్యులు :
గౌ॥ శ్రీ వి.డిల్లీబాబు రెడ్డి గారు
(వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్)

ముఖ్య అతిథులు
శ్రీ దివాకరుల శ్రీనివాస్ మంగళంపల్లి గారు రాష్ట్ర జి.సి. సంప్రదాయ శాఖ,సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి
శ్రీమతి తానేటి వనిత గారు రాష్ట్ర హోమ్ & విపత్తుల శాఖ మంత్రి
శ్రీమతి కొడాలి సుచరిత గారు ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర యూత్‌కాంగ్రెస్ (ఐ.జి.యు)
శ్రీ పినిపే విశ్వరూప్ గారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి
శ్రీ మామిడి గోవిందరావు గారు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్
శ్రీ ఎస్. పరిపూర్ణాచారి గారు రాష్ట్ర ఆర్టీసీ ఎం.డి.

జిల్లా ప్రముఖులు
శ్రీమతి వి. మీనాక్షి లతి గారు, ఐ.ఎ.ఎస్ జిల్లా కలెక్టర్ ,తూర్పు గోదావరి జిల్లా
శ్రీమతి మేరుగుపాటి విజ్ఞానపిల్లి గారు పబ్లిక్ ప్రాస్క్యూటర్ లాయర్ (సీనియర్ లాయర్ లీగల్)

ఫీల్డ్ అతిథులు
గౌ. శ్రీ మిల్లాల భాస్కర్ గారు యం.పి., రాజమహేంద్రవరం
గౌ. శ్రీ జక్కంపూడి రాజా గారు, M.L.C., యం.పి., రాజమహేంద్రవరం
గౌ. శ్రీమతి పంతం అమరావతి గారు యం.పి., జడలపాలెం
గౌ. శ్రీమతి వీరగా గీతి గారు యం.పి.,పాలేరు
గౌ. శ్రీ మిరియాల కృష్ణారావు గారు పురుగోళ్ల ప్రభుత్వ రీజినల్ ప్రత్యేక ప్రతినిధి
గౌ. శ్రీ తోట త్రిమూర్తులు గారు, M.L.C., గౌ. శ్రీ వి. రమణబాబు గారు, M.L.C., గౌ. శ్రీ మేడే రాజా గారు, M.L.C., గౌ. శ్రీ బత్తిన శివరామకృష్ణ (ఎస్) M.L.C., గౌ. శ్రీ కర్రి బాబు గారు కాకినాడ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఆర్టీసీ, ఎంప్లాయీస్ యూనియన్, విజయవాడ
గౌ. శ్రీ తోట నరసింహం గారు మాజీ ఎమ్మెల్యే, జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లా

గౌరవ అతిథులు
శ్రీ జక్కంపూడి రాజా గారు ఎమ్మెల్యే, రాజానగరం
శ్రీమతి జక్కంపూడి స్వప్న గారు ఎమ్మెల్యే, రాజమహేంద్రవరం
శ్రీ ఆదిరెడ్డి భవాని గారు ఎమ్మెల్యే, రాజమహేంద్రవరం
శ్రీ వి. శ్రీనివాస్ చిట్టిబాబు గారు ఎమ్మెల్యే, అనపర్తి
శ్రీ వత్తిన వీరవెంకటరావు గారు ఎమ్మెల్యే, గోపాలపురం
శ్రీ వత్తిలి వెంకటేశ్వరరావు గారు ఎమ్మెల్యే, అనపర్తి
శ్రీ గారపాటి బాబ్జీ గారు మాజీ ఎమ్మెల్యే, రాజమహేంద్రవరం రూరల్
శ్రీ వి. వాగ్మీకిరావు గారు ఎమ్మెల్యే, మండపేట
శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు ఎమ్మెల్యే, కాకినాడ
శ్రీ బత్తుల వీర్రబాబు గారు ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే, కొత్తపేట
శ్రీ పిలాకా వీరవెంకటరావు గారు ఎమ్మెల్యే, పెద్దాపురం
శ్రీ రాపాక వరప్రసాద్ గారు ఎమ్మెల్యే, రాజోలు
శ్రీ పాలవలస యశస్వి గారు ఎమ్మెల్యే, కురుపాం
శ్రీ నిమ్మకాయల బాబ్జీ గారు ఎమ్మెల్యే, పెద్దాపురం
శ్రీ మిరియాల శేషబాబు గారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే, కాకినాడ రూరల్
శ్రీమతి గొల్లపల్లి సూర్యకుమారి గారు ఎమ్మెల్యే, రంపచోడవరం
శ్రీ గాలి బాబు గారు ఎమ్మెల్యే, అమలాపురం
శ్రీ దొడ్డిపట్ల వరప్రసాద్ గారు మాజీ ఎమ్మెల్యే, పి.గన్నవరం
శ్రీ పి.వి.ఎల్.నరసింహారావు గారు ఎమ్మెల్యే, మంథని
శ్రీ పి.వి.మిథున్ రెడ్డి గారు ఎమ్మెల్యే, రాజంపేట
శ్రీ కె. ఆదిత్య విక్రమ్ గారు ఎమ్మెల్యే, రాజానగరం
శ్రీ కె. శ్రీనివాస్ గారు ఎమ్మెల్యే, పిఠాపురం
శ్రీ ఎం. శివప్రసాద్ గారు ఎమ్మెల్యే, పుత్తూరు
శ్రీ కె. ఆదిమూలపు సురేష్ గారు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర జైళ్ళ శాఖ మంత్రి, ఎర్రగొండపాలెం
శ్రీ పి.వి.సి.ఆర్.కె.ప్రసాద్ గారు ఎమ్మెల్యే, పి.గన్నవరం
శ్రీ కె.ఎస్.జవహర్ గారు మాజీ ఎమ్మెల్యే, పాలకొల్లు
శ్రీ కె. శ్రీనివాస్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్, మెంబర్ : ఐ.జి.యు.
శ్రీ ఎం. శివప్రసాద్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్, మెంబర్ : ఐ.జి.యు.

ప్రత్యేక ఆహ్వానితులు
శ్రీ చందన వాగ్మీకిరావు గారు పైపేర్ కళ్యాణిలో, రాజమహేంద్రవరం యూనిట్
శ్రీ ఎస్. శివరాం చిట్టబ్బాయ్ గారు రాష్ట్ర జైనేర్ సి యూనిట్ సభ్యులు
శ్రీ కందుల దుర్గేష్ గారు జనసేన పార్టీ, రాజమహేంద్రవరం
శ్రీ పి.వి.రెడ్డి గారు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ గిన్నిస్ రాజారావు గారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ తాతా వెంకటేశ్వర్లు గారు ఎమ్మెల్యే, గోపాలపురం
శ్రీ వాసిరెడ్డి చంద్రమౌళి గారు ఎమ్మెల్యే, అనపర్తి
శ్రీ పి.వి.రెడ్డి గారు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ కొత్త సత్యనారాయణ గారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ బొడ్డు భాస్కర రామారావు గారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ బుడారపు నాగేశ్వర్ గారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ ఎలమర్తి సత్యప్రసాద్ గారు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శ్రీ ఎం.ఎస్. ప్రసాద్, యానాం
శ్రీ రాపాక సూర్యప్రకాష్ రావు గారు, మాజీ ఎమ్మెల్యే, రాజోలు
శ్రీ పంపన శ్రీనివాస్ గారు, పత్రికా ప్రతినిధి, ఆంధ్రజ్యోతి
శ్రీ ఆత్మ నీతి నారాయణ గారు బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాజమహేంద్రవరం లోక్ సభ్యుడు
శ్రీ పి. భాస్కరరావు గారు లయన్స్, రాజమహేంద్రవరం
శ్రీ దొమ్మేటి కృష్ణుడు గారు రాజమహేంద్రవరం
శ్రీ రాపాక వీర్రబాబు గారు, మాజీ ఎమ్మెల్యే, పి.గన్నవరం నియోజకవర్గం
శ్రీ పి.వి.రెడ్డి శ్రీనివాస్ గారు, పత్రికా ప్రతినిధి, రాజమహేంద్రవరం
శ్రీ అత్తి నీతి నారాయణ గారు బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాజమహేంద్రవరం
శ్రీ పి. భాస్కరరావు గారు లయన్స్, రాజమహేంద్రవరం
శ్రీ దొమ్మేటి కృష్ణుడు గారు రాజమహేంద్రవరం
శ్రీ రాపాక వీర్రబాబు గారు, మాజీ ఎమ్మెల్యే, పి.గన్నవరం నియోజకవర్గం
శ్రీ పి.వి.రెడ్డి శ్రీనివాస్ గారు, పత్రికా ప్రతినిధి, రాజమహేంద్రవరం
శ్రీ అత్తి నీతి నారాయణ గారు బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాజమహేంద్రవరం

ప్రత్యేక ఆహ్వానితులు
గౌ. శ్రీ బోయిన సత్యబాబు గారు రాష్ట్ర అధ్యక్షులు, ఐ.జి.యు.
శ్రీమతి గిలబాల రామిమీలు గారు చెన్నై - ఓ.బ్యాడ్మింటన్ కో-ఆర్డినేటర్ అర్జున్ అవార్డు
శ్రీ బత్తి అప్పన్నదొరబాబు (బాబు) గారు చెన్నై - ఓ. అథ్లెటిక్ కో-ఆర్డినేటర్ అర్జున్ అవార్డు
శ్రీ రాపాక్షి బయపిడుగే గారు చెన్నై - ఓ. బాడీబిల్డర్ అర్జున్ అవార్డు
శ్రీ వి. శ్రీనివాస్ గారు మాజీ ఎమ్మెల్యే, పి.గన్నవరం
శ్రీ ఎం. శివప్రసాద్ గారు రాష్ట్ర ఎమ్మెల్యేల ఎ.సి.యు.ఎఫ్., విజయవాడ
శ్రీ వి. శ్రీనివాస్ గారు రాష్ట్ర ఎమ్మెల్యేల ఎ.సి.యు.ఎఫ్., శ్రీకాకుళం

APMF గురించి కొన్నిమాటలు...
సంఘం వ్యవస్థలో రిజిస్టరయి ఉన్నారా? ఎలాగుంది. కొత్త సభ్యులుగా ఎలా చేరాలి? ఎవరు ఎలా చేరాలి? ఎలా చేరితే ఎలా ఉంటుంది? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు మీ మదిలో మెదులుతూ ఉంటాయి. కొన్ని జర్నలిస్టు సంఘాలు రాష్ట్రంలో తమ ప్రభావం కలిగి ఉన్నవి. ఇవి ఆయా సంఘాలు ఎలా ఏర్పడినవి? ఎవరు ఎలా ఎలా ఎదిగారు? ఎలా ఎదిగారు? ఎలా ఎదిగితే ఎలా ఉంటుంది? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు మీ మదిలో మెదులుతూ ఉంటాయి. ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు కావాలంటే మీరు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ లో సభ్యులు కావలసిందే. ఇందులో సభ్యులు కావడం కోసం ఈ క్రింద పేర్కొనబడిన మీ వివరాలు మీ సమీప జిల్లా కార్యదర్శి లేదా రాష్ట్ర కార్యదర్శి వద్ద నమోదు చేసుకోగలరు. ఇలాగా ఈ క్రింద కనబడిన వివరాలు మీ సమీప జిల్లా కార్యదర్శి లేదా రాష్ట్ర కార్యదర్శి వద్ద నమోదు చేసుకోగలరు. కొత్తగా సభ్యులుగా చేరదలచిన వారు మీ సమీప జిల్లా కార్యదర్శి వద్ద నమోదు చేసుకోగలరు. మీ సమీప జిల్లా కార్యదర్శి వద్ద నమోదు చేసుకోలేకపోతే మీ సమీప జిల్లా కార్యదర్శి వద్ద నమోదు చేసుకోగలరు. మీ సమీప జిల్లా కార్యదర్శి వద్ద నమోదు చేసుకోలేకపోతే మీ సమీప రాష్ట్ర కార్యదర్శి వద్ద నమోదు చేసుకోగలరు. మీ సమీప రాష్ట్ర కార్యదర్శి వద్ద నమోదు చేసుకోలేకపోతే మీ సమీప జాతీయ కార్యదర్శి వద్ద నమోదు చేసుకోగలరు. మీ స